


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 16 మే 2025

పేజీలు - 10





# తీరు.. మారలేదు!

## మొక్కుబడిగానే జడ్పీ సర్వసభ్య సమావేశం

## ఎమ్మెల్యేలు డుమ్మా.. అదేబాటలో జడ్పీటీసీలు

## ముఖం చాటేసిన అన్నమయ్య జిల్లా అధికారులు

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తీరు మారలేదు. ఆర్భాట శూరత్వం తప్ప ఫలితం శూన్యంగా కనిపిస్తోంది. జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డి ఎన్నిక తరువాత జరిగిన మొదటి సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఇతర ప్రజాప్రతినిధులు సమావేశానికి డుమ్మాకొట్టారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు వారి బాటలోనే నడిచి గైర్హాజరయ్యారు. ఇక అధికారుల హాజరు అంతంతే ఉంది. వైయస్ఆర్ కడప జిల్లానుంచి అధికారులు హాజరైనా అన్నమయ్య జిల్లా నుంచి మాత్రం అధికారులు ముఖం చాటేశారు. కిందిస్థాయి సిబ్బందే కనిపించారు. ప్రభుత్వ శాఖలపై చర్చలు కూడా అంతంత మాత్రంగానే సాగాయి. వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, విద్య వంటి శాఖలపై మొక్కుబడి చర్చ జరిగింది. ఈ చర్చల్లో కూడా కేవలం నాలుగు మండలాలకు చెందిన జడ్పీటీసీలు తప్ప మిగిలిన వారు నోరుమొదపడం లేదు. కీలక సమస్యలపై ఎవరు ప్రస్తావించిన దాఖలాలు లేవు. క్రమం తప్పకుండా మూడు నెలలకోసారి సమావేశాన్ని నిర్వహించాలన్న ఆలోచన తప్ప సమావేశంలో ఎటువంటి సమగ్ర చర్చలు జరగడం లేదు. ప్రాధాన్యతా అంశాలు చర్చకు రావడం లేదన్నది వాస్తవం.

**జడ్పీ నిధుల్లో** జడ్పీటీసీలతో పాటు ఎమ్మెల్యేలకు సమాన అవకాశం కల్పించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం కడప జడ్పీ మీటింగ్ హాలులో జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శానికి హజరైన ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ జడ్పీ వైసీపీ నాయకత్వంలో నడు స్తోంది. మేము కూటమి ఎమ్మెల్యేలము. జిల్లా అభివృద్ధికి ఇద్దరము కలిసికట్టుగా కృషి చే యాల్సి ఉంది. తమకు వచ్చే ఎమ్మెల్యే నిధులతో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేస్తున్నాము. అందువల్ల జడ్పీ నిధుల్లో తమకు సమానంగా అవకాశం కల్పించాలని కోరారు. తమ ప్రతిపాదనలు స్వీకరించాలని కోరారు. దీనిపై జడ్పీ చైర్మన్ మిగతా 2పేజీలో

## నీటి సమస్యను పరిష్కరిస్తాం..: చైర్మన్ రామగోవిందరెడ్డి

కడప బ్యూరో – మేజర్‌న్యూస్

గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరిస్తామని జెడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి అన్నారు. జడ్పీ సమావేశం ప్రారంభంలో తొలుత ఉగ్రదాడి లో మరణించిన జవాన్ మురళి నాయక్,ఇటీవల మరణించిన మాజీ జెడ్పీ చైర్మన్ సీఎం బలరామిరెడ్డి లకు నివాళులు అర్పించాలని జడ్పీ చైర్మన్ కోరగా సభ్యులందరూ మౌనం పాటించి నివాళులు తెలిపారు. జెడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి మాట్లాడుతూ... జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి మొదటిసారి అధ్యక్షత వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. జిల్లా పరిషత్ నిధులను అన్ని నియోజకవర్గాల సభ్యులందరికీ సమానంగా ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు.వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని, మిగతా 2పేజీలో



పావలా వడ్డీ కింద రైతులు తీసుకున్న క్రాప్ లోన్లను ఇంతవరకు ఏపీజీబీ బ్యాంక్ అధికారులు జమ చేయలేదని వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



సోలార్ ప్రాజెక్టులు జిల్లాకు వస్తున్నందుకు సంతోషమేనని, తాము కూడా ఆహ్వానిస్తామని కానీ ఆయా కంపెనీలు రైతులపై దౌర్జన్యానికి దిగుతున్నాయి. వాటిపి అడ్డుకోండి.

- ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని క్వాలిఫైడ్ టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నారని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి మంచి ఫలితాలు రాబట్టాలి.

- ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో నీటి కొరత తీవ్రంగా ఉంది. వరికుంట్ల ఎత్తిపోతల పథకం కూడా అసంపూర్తిగా ఉంది. అధికారులు దీనిపై దృష్టిపెట్టాలి.

-బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా

## వైకాపాకు

# షాక్..



మైదుకూరు మున్సిపల్ చైర్మన్ రాజీనామా

**కడప బ్యూరో -మేజర్ న్యూస్:** మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో వైసీపీకి మరో గట్టి షాక్ తగిలింది. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర ఆ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం కౌన్సిలర్లతో అధినేత నిర్వహించిన సమావేశానికి ఆయన డుమ్మా కొట్టారు. గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటున్న ఆయన ఎట్టకేలకు రాజీనామా చేశారు. జగన్‌తో మాట్లాడించాలని గత మూడునెలలుగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని కోరుతున్నా పట్టించుకోవడం లేదని చంద్ర తెలిపారు. అనుచరుల అభిప్రాయం మేరకు భవిష్యత్తు' కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఆయన ..మిగతా 2పేజీలో

## ఆర్టీపీపీ బూడిద రవాణా అవకతవకలపై

# నిఘా ఏది..?

- ఇటుకల పరిశ్రమకు బూడిద అనుమతికి చేతులు తడపాల్సిందే.
- అనుమతి ఇవ్వడంలో చేతివాటం ప్రదర్శిస్తున్న అధికారులు
- గుట్టు చప్పుడు కాకుండా ఫ్లయాస్ బూడిద అక్రమ రవాణా
- ఇటీవల ఫ్లైయాష్ బూడిద అక్రమ రవాణాలో అధికారులు బదిలీలు సస్పెండ్లు.
- అధికారుల తీరు మారలేదని ఆరోపణలు
- కొత్తగా వచ్చిన సీఈకి సవాల్‌గా మారిన బూడిద రవాణా సమస్యలు



2లో

## దళిత భూములను ఆక్రమించుకున్న

# భూ బకాసురుడు



- ఈ ప్రభుత్వంలో అయినా దళితులకు న్యాయం జరిగేనా!
- ఎన్ని అర్జీలు ఇచ్చిన చెత్తబుట్టలకే పరిమితం
- భూ బకాసురుని పైచర్యలు ఎక్కడ ? - పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న ఆ నాయకుడు ?
- పార్టీ ఫిరాయింపు కోసం మంతనాలు ?

4లో

# వైకాపాకు షాక్..

(మొదటి పేజీ తరువాయి)

బాటలోనే మరో ఇరువురు కౌన్సిలర్లు వైసీపీకి రాజీనామా చేసేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్రకు అంతర్గత విభేదాలు ఉన్నాయి. దీంతో ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అయితే గతంలో ఓ పర్యాయము అధినేత వైఎస్ జగన్ వీరితో చర్చించి సర్దుకుపోవాలని సూచించారు. అయినా ఫలితం లేకపోయింది. చివరకు చైర్మన్ వైసీపీకి రాజీనామా చేశారు. కడప నగర మేయర్ సురేష్ బాబు పై అనర్హత వేటు.. మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం రాజీనామా.. తాజాగా మైదుకూరు మున్సిపల్ చైర్మన్ రాజీనామా.. ఇలా వైసీపీ కి వరుస ఎదురు దెబ్బలు తగ్గుతున్నాయని చెప్పవచ్చు.

## ఆర్టీపీపీ బూడిద రవాణా అవకతవకలపై నిఘా ఏది..?



ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలో ఉన్న డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఫ్లయాస్ బూడిద రవాణా అవకతవకలపై నిఘా కొరవడింది. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఇక్కడ అధికారులు మాత్రం బూడిద రవాణా అవతవకలకు సహకరిస్తున్నారని ఆరోపణ బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ ఫ్లయాష్ బూడిద వివాదం నెలకొన్న విషయం అందరికి తెలిసిందే. అంత కన్నా ముందు బూడిద రవాణా అవకతవకలు పై విచారణ జరిగి ఇక్కడ పనిచేస్తున్న కొందరు అధికారులు బదిలీలు, సస్పెండ్లు అయినా విషయము తెలిసిందే. అయినా ఇంత జరుగుతున్న ఇక్కడ అధికారులు మాత్రం బూడిద రవాణా విషయంలో వారి తీరు మారలేదని స్థానికులు చర్చించుకుం టున్నారు.

**రెన్యువల్ చేయించుకోవాలంటే చేయి తడపాల్సిందే..?**

చిన్న పరిశ్రమలైన ఇటుకల పరిశ్రమలకు ఫ్లయసు బూడిద ఆర్టీపీపీ నుంచి రవాణా అవుతూ ఉంటుంది. ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఫ్లయాష్ బూడిదను ఇటుకుల పరిశ్రమలకు తీసుకొని వెళ్లాలంటే అనుమతి పొం దాల్సి ఉంది. ఏడాదికి ఒకసారి అనుమతి కోసం రెన్యువల్ చేయించుకో వాల్సి ఉంటుంది. రెన్యువల్ చేయించుకోవాలంటే అధికారులకు కొంత మొత్తం చెల్లించాల్సి వస్తుందని కొందరు వాపోతున్నారు. ఒక్కొక్క ఇండ స్ట్రియల్ రెన్యువల్ కోసం రూ. 2000 నుంచిరూ. 3000 వరకు చేతులు తడపాల్సి వస్తుందని విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై గతంలో ఇక్కడ పని చేసిన సీఈలు సీరియస్ గా తీసుకొని అధికారులపై చర్యలు తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. అలాగే ఆర్టీపీపీ నుంచి ఫ్లైయాష్ బూడిదను ట్యాం కర్ల ద్వారా సిమెంట్ పరిశ్రమలకు రవాణా అవుతూ ఉంటుంది. జువారి సిమెంట్ పరిశ్రమ, భారతి సిమెంట్ పరిశ్రమ, ఎల్అండ్ టీ సిమెంట్ పరి శ్రమ, దాల్మియా సిమెంట్ పరిశ్రమ, ఐసిఎల్ సిమెంట్ పరిశ్రమ, ఈ పరిశ్ర మలన్నిటికీ ఆర్టీపీపీ నుంచి ఫ్లైయాసును ట్రాన్స్‌పోర్టల యజమానులు ఇక్కడ గేట్ వద్ద అనధికారికంగా నియమించుకున్నారు. ఇక్కడ వారిదే ఇక్కడ హా వా కొనసాగుతూ ఉంటుంది. అంతే కాకుండా సిమెంటు నింపి వస్తున్న ట్యాంకర్లలో కింద పడిన సిమెంట్‌ను సంచులకు నింపుకొని ఇక్కడ కొం దరు సిమెంట్‌ను బయటకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఫ్లైయాష్ బూ డిద రవాణాలో కొందరు వ్యక్తులు అక్రమార్గాల ద్వారా లక్షల రూపాయ లను అర్జిస్తూ ఉన్నారని స్థానిక గ్రామ ప్రజలు మాత్రం దుమ్ము వల్ల రోగాల భారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వత్తాసు కూడా ఉన్నట్లు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**కొత్త సీఈ దృష్టి పెట్టెనా..?**

ఆర్టిపిపి కి కొత్తగా సీఈ వాసుదేవరావు బాధ్యతలు స్వీకరించారు. ఫ్లయాష్ పై జరుగుతున్న అవతవకలపై నిఘా ఉంచుతారని కొందరు చర్చించుకుంటున్నారు.

# తీరు.. మారలేదు!

(మొదటి పేజీ తరువాయి)

జోక్యం చేసుకుంటూ జిల్లా అభివృద్ధి కోసం నిధులు ఖర్చుపెడుతున్నామని, జడ్పీటీసీల ద్వారా ఏవైనా ప్రతిపాదనలు ఉంటే ఇవ్వాలని సూచించారు. వెంటనే పలువురు సభ్యులు జోక్యం చేసుకుంటూ తాము ప్రజల నుంచి ఎన్నికైన వారమేనని, తమకు జడ్పీ నిధులు తప్ప మరో నిధులు లేవని, అందువల్ల జడ్పీ నిధులు కేవలం జడ్పీటీసీలకు మాత్రం ఇవ్వాలని పట్టుపట్టారు. ఎమ్మెల్యేలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తమకు ఇవ్వడం లేదు కదా?. అందువల్ల జడ్పీ నిధులు మొదటి ప్రాధాన్యత జడ్పీటీసీలకేనని తెలిపారు. వ్యవసాయ శాఖపై జరిగిన చర్చ సందర్భంగా జేడీ వ్యవసాయశాఖ నివేదికను చదివి వినిపించారు. చక్రాయపేట జడ్పీటీసీ మాట్లాడుతూ తమ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి బోర్లు ఎండిపోయాయని, కనీసం తాగేందుకు కూడా నీరు దొరకడం లేదని తమ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు విడుదల చేసిన పావలావడ్డీ రీయింబర్స్‌మెంట్ మొత్తం రైతు ఖాతాలకు జమ చేయకుండా ఏపీజీబీ బ్యాంకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. తమ బ్యాంకులో ఆడిట్ జరుగుతోం దని సాకులు చెప్పి రైతులకు విడుదల చేయకపోవడం మంచిది కాదన్నారు. తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిపై జిల్లా బ్యాం క్ అధికారులు తక్షణం స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాన్ని వెంటనే రైతు ఖాతాలకు జమ చేయాలని సూచించారు. దీనిపై కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జోక్యం చేసుకుంటూ లీడ్‌బ్యాంక్ అధికారులతో ఆరా తీశారు. వెంటనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**దళారులు రైతులను దోచుకుంటున్నారు..**

పులివెందుల పండ్ల మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారని సభ్యులు పెద్ద ఎత్తున ఆరోపించారు. వారు నిర్ణయించిన ధర లకే అరటి, చీని పంటలను అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. కనీసం గిట్టుబాటు ధరకూడా ఇవ్వడం లేదన్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ధరలను ఏమాత్రం పరి గణలోకి తీసుకోకుండా వారే ఇష్టానుసారం ధరలను నిర్ణయిస్తున్నారని ఆరోపిం చారు. మార్కెటింగ్ శాఖ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడటం లేద న్నారు. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల మార్కెట్‌లో వ్యాపా రుల సిండికేట్ నిజమేనని, రైతులను ఇబ్బంది పెడుతున్నారని, దారుణంగా నష్ట పోతున్నారని చెప్పారు. వేంపల్లి జడ్పీటీసీ మాట్లాడుతూ గతంలో మార్కెటింగ్ శాఖ అధికారులే గిట్టుబాటు ధరతో పంటలను కొనుగోలు చేసేవారని అలాగే ప్రస్తుతం కూడా పంటలను నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని కోరా రు. ఎమ్మెల్యే వరద కలగజేసుకుంటూ వ్యాపారుల సిండికేట్‌కు స్థానిక నాయకుల అండదండలున్నాయని ఆరోపించారు. దీంతో వైసీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా వుండి అలా మాట్లాడటం మంచిదికాదన్నారు. ఏ నాయకుడు రైతులను మోసం చేయాలని ఉండదని, అక్కడి సిండికేట్‌తో నేతలకు ఎవరికి సంబంధం లేదని చెప్పారు. దీంతో సమావేశంలో కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ప్యాక్‌హౌస్ పథకం కింద దీర్ఘకాలంగా రూ.4 లక్షలే ఇస్తున్నారని ఆ మొత్తాన్ని పెంచాలని సభ్యులు కోరారు.

**నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి..**

పెండ్లిమర్రి మండలం నల్లాయగారిపల్లి ప్రాంతంలో నాసిరకం ఉల్లి విత్తనాలతో రైతులు దారుణంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని జడ్పీ వైస్‌చైర్మన్ బాలయ్య అధికారులను కోరారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం కనిపించడం లేదన్నారు. నష్టపరిహారం ఇస్తామని, విత్తన విక్రయదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇటీవల కురిసిన అకాలవర్షాలకు అరటిపంట చాలాచోట్ల దెబ్బతిందని, రైతులను ఆదుకోవాలని చింతకొమ్మదిన్నె, చక్రాయపేట, వేంపల్లి జడ్పీటీసీలు కోరారు. దీనిపై ఉద్యానశాఖ అధికారులు సమాధానమిస్తూ జిల్లాలో 1350 హెక్టార్లలో అరటి, బొప్పాయి పంటలకు నష్టం జరిగిందని, ఆమేరకు ప్రభుత్వానికి నివేదిక పంపామని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్‌పై జరిగిన చర్చ సందర్భంగా బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మాట్లాడుతూ.. గోపవరం మండలం రామాపురం ఎస్సీకాలనీ, బుచ్చనపల్లి, అట్లూరు మండలం కమలకూరు పంచాయితీల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని, వరికుంట్ల ఎత్తిపోతల పథకం పనులు కూడా పూర్తి చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గండిక్షేత్రంలో తాగునీటి ఎద్దడి పరిష్కారానికి నూతన ట్యాంకు నిర్మాణానికి జడ్పీ నుంచి రూ.25లక్షల ఇచ్చేందుకు చైర్మన్ అంగీకారం తెలపడంతో మిగిలిన నిధులను తాము ఇస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 21 గ్రామాల్లో మాత్రమే తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని, ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తెలిపారు. ఖాజీపేట మండల కోఆప్షన్ సభ్యులు ఖరీముల్లా మాట్లాడుతూ.. జిల్లాలో సరఫరా అవుతున్న నకిలీ విత్తనాలపై చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే జిల్లా కడప కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కనీస వసతులు లేవని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పసుపు రైతుల కోసం మార్కెట్ యార్డ్లో అదనపు గోడౌన్ నిర్మించాలని కోరారు.

**సోలార్ కంపెనీల దౌర్జన్యం..**

సోలార్ ప్రాజెక్టులు జిల్లాకు వస్తున్నందుకు సంతోషమేనని, తాము కూడా ఆహ్వానిస్తామని కానీ ఆయా కంపెనీలు రైతులపై దౌర్జన్యానికి దిగుతున్నాయని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆరోపించారు. మైలవరం మండలంలోని పలు గ్రామాల్లో సోలార్ కంపెనీలు రైతులనుంచి వారి అనుమతి లేకుండానే బలవంతంగా భూములు లాక్కుంటున్నారని చెప్పారు. రైతులు అడ్డుపడితే వారిపై కేసులు పెడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతి తీసుకోకుండానే వారి ప్రాజెక్టు పనులు చేస్తున్నారు. మైలవరం, పెద్దముడియం మండలాల్లో 20వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులకు భూములు సమీకరిస్తున్నారు. మైదానభూములు, గుట్టలు, కాల్వ పరంబోకు, ప్రభుత్వ భూములు అన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూముల్లో కొంత మంది పేద రైతులు లక్షలు ఖర్చుచేసి సాగు చేసుకుంటుంటే వారిపై దౌర్జన్యం చేసి భూములు లాక్కోవడం మంచిది కాదు. ఇలా అన్ని రకాల భూములను వారు ఆక్రమించుకుంటూ భవిష్యత్తులో గ్రామాల అవసరాలకు, రైతుల అవసరాలకు భూములు ఉండవు. కనీసం పశుగ్రాసం కూడా దొరకదు. పరిశ్రమలతో పాటు రైతులను కూడా కాపాడుకోవాలి. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ దీనిపై వెంటనే విచారిస్తానని, దానిపై అధ్యయనం చేస్తానని చెప్పారు.

## నీటి సమస్యను పరిష్కరిస్తాం..: చైర్మన్ రామగోవిందరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)





ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తామన్నారు.జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి జిల్లాలో దాదాపు 2.10లక్షల మంది అర్హులైన రైతులను పరిశీలిస్తున్నామని తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో రైతులు పైపుల కోసం చెల్లించిన నగదుకు సంబంధించి పాడా రద్దయిన నేపథ్యంలో ఏపీఎంఐపి ద్వారా రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అలాగే జిల్లాలో ప్రకటించిన పది కరువు మండలాలలో రైతులను ఆదుకోవడానికి దెబ్బతిన్న పంటల కింద రూ 16 కోట్ల అంచనా తో ప్రభుత్వానికి నివేదికను అందజేసినట్లు తెలిపారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దడానికి లక్ష ఎకరాలను హార్టికల్చర్ కింద సాగు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఇందులో దాదాపు 60 వేల ఎకరాల్లో ఉపాధి హామీ పథకం కింద బహు వార్షిక పద్ధతిలో పండ్ల తోటల పెంపకం,40 వేల ఎకరాల్లో వార్షిక పద్ధతిలో ఉద్యాన సహాయ అభివృద్ధి పథకం కింద పూలు, కూరగాయల సాగుకు సుముఖంగా ఉన్న రైతులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఏపీఎంఐపీ ద్వారా రైతులకు ఎన్ని ఎకరాల కైనా 70 నుంచి 90 శాతం సబ్సిడీతో సాగు చేయడానికి అవకాశం ఉందని వీటిపై ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు పేర్లను నమోదు చేసుకుంటే వాటికి సంబంధించి ప్లాంట్ మెటీరియల్ అన్నిటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో మార్కెటింగ్ సంబంధించి ఇతర రాష్ట్రాల మార్కెట్ ధరలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ రైతులు పంటను అమ్మేటప్పుడు మోసపోకుండా అవగాహన పెంచుతామన్నారు. అలాగే రైతులకు పట్టీలు కూడా అందజేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రాథమిక పాఠశాలలో మోడల్ స్కూల్ విధానాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తామని పై విధంగా సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు విపులంగా వివరించారు.అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. సమావేశాన్ని జడ్పీ సీఈఓ ఓబులమ్మ ముందుండి నడిపించారు. అధికారుల హాజరు, ప్రజాప్రతినిధుల రాక, సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు వంటివి దగ్గరుండి చూసుకున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం.. తనయుల ఉదారశీలత..



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు తనయులు ఇవ్వాల్సిన గౌరవం,, విలువ అడుగంటి పోతున్న తరుణంలో అప్పుడప్పుడు, అక్కడక్కడ కొద్దిమంది తనయులు తన తల్లిదండ్రుల రుణానుబంధాన్ని తీర్చుకోవడం కనిపిస్తూ ఉండటం విశేషం.. ఆ కోవలోనే పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీ పగడాలపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు సంగటి చెన్నారెడ్డి కుమారులు సంగటి గంగిరెడ్డి సంగ టి చెన్న కృష్ణారెడ్డి,, సంగటి చెన్నారెడ్డిలు తన తండ్రి జ్ఞాపకార్థం పగడాల పల్లెకు దగ్గర్లోని గంగమ్మ దేవాలయం ప్రాంతంలో భక్తుల సౌకర్యార్థం ఓ గదిని నిర్మించి, గురువారం నాడు ప్రారంభోత్సవం చేయడం గమనార్హం. తన తల్లిదండ్రుల రుణాన్ని తీర్చుకోవడం గర్వకారణం.. ముఖ్యంగా దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడితే సంతోషంగా ఉంటుందని పలువురు భక్తులు కోరుకుంటున్నారు.

## సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక బద్వేలు పట్టణంలో గురువారం అబ్బరాతి వీధినందు సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ సదస్సు కు హాజరైన మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ



చెన్నూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొక్కరాయపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు చేస్తున్న పనులను పరిశీలించి తడి పొడి చెత్త పై అవగాహన కల్పించారు.అనంతరం ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండాకాలం కావున ఉపాధి హామీ కూలీలు పనులకు ఉదయం తొందరగా రావాలని,ఎండలు ముదురుతున్న కొద్ది పనుల వద్ద వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు.అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అంతేకాకుండా గ్రామంలో పర్యటించి చెత్త సేకరణ గురించి ప్రజలను ఆరా తీసి తడి,పొడి చెత్త వేరు చేసి ఇవ్వాల్సిన ఆవశ్యకత గురించి గ్రామస్థులకు తెలిపారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శికి,క్లాప్ మిత్రలకు పారిశుధ్యం పై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి కూలీలు,గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కళాశాలను వెంటనే ప్రారంభించాలి

### చంద్ర బాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్దనడం విడ్డూరం - డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి అయి సంవత్సరం దాటినా ప్రారంభించక పోవడం గర్హనీయం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రు 670 కోట్లు ఖర్చు చేసి పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సర్వాంగ సుందరంగా నిర్మించారన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ 16-8-2024న 50 యంబిబిఎస్ సీట్లు మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు లేవని,సిబ్బంది కొరత వుందని సాకులు చూపి మంజూరు చేసిన ఎంబిబిఎస్ సీట్లను వద్దని చంద్ర బాబు ప్రభుత్వం 10-9-24 న నేషనల్ మెడికల్ కమీషన్‌కు లేఖ వ్రాసింది. ఇదిదురదృష్టకరం.కూటమి ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. అన్ని రాష్ట్రాలు అడిగి ఎంబిబిఎస్ సీట్లు తెచ్చుకుంటూ వుంటే చంద్ర బాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్దనడం విడ్డూరం. చంద్ర బాబు ప్రభుత్వం అసమర్థత కారణంగా ఆంధ్రప్రదేశ్ 2024-25లో 700 ఎంబిబిఎస్ సీట్లను, 2025-26లో మరో 700 ఎంబిబిఎస్ సీట్లను కోల్పోయింది. పులివెందుల, ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పార్వతీ పురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుకొండ, పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం. దీనివలన ప్రతిభా వంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. ప్రతిభకు పాడె కట్టడమే. ఈ చర్య ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధమన్నారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని ,పులివెందుల మెడికల్ కళాశాల ను ప్రభుత్వ రంగం లోనే నడపాలని,ఈ విద్యా సంవత్సరంలోనే కళాశాల ను ప్రారంభించాలని తులసి రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అనిల్ కుమార్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,శంకర్ రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి,దీక్షిత్,ఓబులేసు యాదవ్,నూర్ బాషా,నాగరాజు, వెంగళ్ రెడ్డి,సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్,రామాంజ నేయ రెడ్డి,మహబూబ్ బాషా,బద్రి,నాగరాజు, రమణ, వినయ్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీ సీఈని కలసిన ఏఐటియుసి నేతలు



ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీ ముఖ్య ఇంజనీర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన జి.యం. వాసుదేవరావును గురువారం చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు కలిశారు. కడప జిల్లా కలమల్ల వద్ద ఉన్న ఆర్టీపీపీకి ముఖ్య ఇంజనీరుగా తూర్పుగోదావరి జిల్లా ఏపీ జెన్కో హైడల్ ప్రాజెక్టులో పనిచేస్తూ ఆర్టీపీపీకి బదిలీ అయ్యి ముఖ్య ఇంజనీర్‌గా జివిఎమ్ వాసు దేవరావు బాధ్యతలు చేపట్టారు. ఆర్టిపిపి అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య, జెన్ కో కార్యదర్శి. యం గంగాధర్, ప్రాంతీయ అధ్యక్షకార్యదర్శులు యస్ నూర్ బాషా, కె ఓబులేసు. వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సింహా, వైస్ ప్రెసిడెంట్, జి. బాలసుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## 29 వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాలు

### కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ

దువ్వూరు, మేజర్‌న్యూస్ : కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆదేశానుసారం ఈ నెల 29 నుంచి జూన్12 వరకు కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. బాలకృష్ణ గురువారం ఒకే ప్రకటనలో తెలిపారు. ఇదే కార్యక్రమాన్ని దేశం మొత్తం 700 పైగా జిల్లాలలో 731 కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా స్థానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అనుబంధ శాఖల అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి, వ్యవసాయం గురించి మరింత అవగాహన కల్పిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించినట్లుగా శాస్త్రవేత్త బాలకృష్ణ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ప్రయోగశాల నుంచి భూమికి" అనే మంత్రాన్ని సాకారం చేసేందుకు, ఆధునిక మరియు ఆదర్శ వ్యవసాయంతో పాటు "ఒక దేశం, ఒక వ్యవసాయం, ఒక బృందం ' వైపు ఒక ముఖ్యమైన చొరవ అని వివరించారు. ఆధునాతన పద్ధతులు, కొత్త రకాలు, ప్రభుత్వ పథకాలు, డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం, పంటల వైవిధ్యం వంటి విషయాలపై స్థానిక వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో బృందాలుగా ఏర్పడి, అభ్యుదయ రైతులు, మరియు రైతు ఉత్పత్తి దారుల సంస్థలలో కూడా ఈ కార్యక్రమం అనుసంధించి జరుగుతుందని తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

### తహసీల్దార్ అక్బల్ భాష



దువ్వూరు, మేజర్‌న్యూస్ : నూతన రేషన్ కార్డుల కొరకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అక్బల్ బాషా తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అక్బల్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డులకు సంబంధిత సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు లేని నిరుపేదలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు.ఈ సేవలు ఈనెల ఏడో తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు.అలాగే రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించి పలు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు.ప్రధానంగా నూతన రేషన్ కార్డు,రేషన్ కార్డు ఉండి మిగిలిన సభ్యులను కార్డులో చేర్చుకు నేందుకు, కుటుంబంలో వివాహమై ఒకే రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యు లను వేరే కుటుంబంగా మార్చుటకు, రేషన్ కార్డులో వ్యక్తుల తొలగింపు, చిరునామా మార్పులు,తప్పులు సవరించుట, రేషన్ కార్డ్ సరెండర్ తదితర అన్ని సేవలు పొందుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది అని ఆయన అన్నారు.అర్హులైన వారు ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. కావున అర్హత కలిగిన లబ్ధిదారులు రేషన్ కార్డు సేవలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అక్బల్ బాషా తెలిపారు.

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి పరామర్శ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీరాం నగర్‌కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు మెంబర్ రామయ్య ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గురువారం పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో నివాసం ఉంటున్న రామయ్యను పరామర్శించి ఆరోగ్యపరంగా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సి భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు రాజీవ్ భాష, ఎంపీటీసీలు ఇషాక్, గుర్రప్ప, పోదిలి మస్తాన్ (మనీ), పార్టీ నాయకులు భాష, గౌసుల్, సయ్యద్, జెకె, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షుడు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ పరిశోధనతపస్వి 'కట్టా'



మైదుకూరు, మేజర్‌న్యూస్: రాయలసీమ పరిశోధన తపస్వీ విద్వాన్ కట్టా నరసింహులని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య కొనియాడారు. మైదుకూరు పట్టణం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో విద్వాన్ ,ప్రముఖ పరిశోధకుడు కట్టా నరసింహులు నాలుగో వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ తవ్వా మాట్లాడుతూ రాయలసీమ సాహిత్య పరిశోధనకు విద్వాన్ కట్టా నరసింహులు ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు. కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులుగా వ్యవహరించి కడప కైఫియత్తులను వెలుగులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రాచీనతను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ లాంఛనాలతో శ్రీరాముని కళ్యాణం జరగడానికి ప్రధాన కారకులు కట్టా నరసింహులని చెప్పారు. సభాధ్యక్షులు రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ 2005లో కట్టా ప్రభుత్వ పరంగా విశ్రాంతి పొందిన తర్వాత కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో రీసెర్చ్ అసిస్టెంట్‌గా నియమితులై జానుమద్ది హనుమత్ శాస్త్రితో కలిసి కడప జిల్లా సంస్కృతి పుస్తకాన్ని రచించారని ఆయన వివరించారు. ప్రభుత్వ విశ్రాంతి ఉపాధ్యాయులు పోలిమేర ఓబన్న మాట్లాడుతూ కట్టా బ్రహ్మంగారి మఠం ఆస్థాన పండితులుగా ఉంటూ శ్రీ బ్రహ్మం గారి చరిత్రము, శ్రీ ఈశ్వరి దేవి సుప్రభాతము రెండు పుస్తకాలు రచించి వెలుగులోకి తీసుకుని వచ్చారని చెప్పారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు నల్ల బోయిన గంగరాజు మాట్లాడుతూ కట్టా మితభాషి అవధాని, సాహిత్య ప్రియుడని వెల్లడించారు. రాయలసీమ జానపద కళాకారుల సంఘం కొండపల్లి ఉమాకాంత్ మాట్లాడుతూ కట్టా నరసింహులు తన తండ్రి ద్వారా పరిచయమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర కారుడు కైపు బాలరాజు, మురికినాటి శ్రీనివాసులు, సాహిత్య అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

### టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి లక్ష్యంగా తీసుకొన్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం స్థానిక పాపాఘ్ని నదిలో నూతనంగా వేసిన తాగునీటి ఫిల్టర్ లను టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామము నిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి తీసుకెళ్లి పాపాఘ్ని నదిలో తాగునీటి ఫిల్టర్స్ వేసేందుకు రూ 1.50 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆ నిధులతో 6 తాగునీటి ఫిల్టర్స్ వేయడం జరిగిందని చెప్పారు. అలాగే మరో 2 రెండు బోర్లు కూడ వేయడం జరుగుతుందని చెప్పారు. నూతనంగా వేసిన ఫిల్టర్స్ ద్వారా వేంపల్లె గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి పాపాఘ్ని నీటిని సరఫరా చేస్తారని చెప్పారు. పాపాఘ్ని నదిలో కొత్త ఫిల్టర్స్ వేయడం ద్వారా నీటి కష్టాలు ప్రజలకు తీరడం జరుగుతుందని చెప్పారు. పిబిసి నుండి కృష్ణా జలాల కూడ త్వరలో పాపాఘ్ని నదికి రావడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే నందిపల్లె చెరువుకు కృష్ణాజలాలు రావడం పట్ల పాపాఘ్ని నదిలో కూడ భూగర్భ జలాలు కొద్ది మేరకు పెరిగినట్లు చెప్పారు. పాపాఘ్ని నదికి కృష్ణా జలాలు వస్తే భూగర్భ జలాలు పెరిగి అడుగంటి పోయిన నీటి బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీకి కార్యదర్శిని కూడ నియమించడం జరిగిందని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ అపరిశుభ్రత లేకుండా కార్యదర్శి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత భూములను ఆక్రమించుకున్న భూ బకాసురుడు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఎర్రబెల్లి గ్రామ పొలం సర్వేనెంబర్1138, 1148, లోగల ప్రభుత్వ భూమి 20 ఎకరాలను మాడెం పుష్ప నాథ్ రెడ్డి వైకాపా నాయకుడు ఆక్రమించుకున్నారని అలాగే 1147 లోని మార్తల వెంకట్ లక్ష్మి భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్న అని, 1263 సర్వే నెంబర్లు దళితులకు ఇచ్చిన డికెటి పట్టా భూమిని కూడా ఆక్రమించుకున్నారని దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్వే నెంబర్లు భూమిని గతంలో మాదిగలకు ఇవ్వడం జరిగిందని వారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక సెంటు పట్ట భూమి అక్కడ లేకపోయినా మొత్తం 30 ఎకరాలు ప్రభుత్వ భూమిని మాడెం పుష్పనాథ్ రెడ్డి ఆక్రమించుకున్నారన్నారు. ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన, వారికి తెలిసినా కూడా తెలియనట్లు వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. పేదలకు భూములు లేకుండా తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గవర్నమెంట్‌ను అడ్డం పెట్టుకొని మాదిగలను బెదిరిస్తూ భూములను లాక్కున్నారన్నారు. తన మంది మార్బలంతో ప్రభుత్వ భూమిని అంతా ఆక్రమించుకొని పేదలకు లేకుండా చేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను మాదిగలకు ఈ ప్రభుత్వమైనా ఇప్పించాలని, పుష్ప నాథ్ రెడ్డి ఆక్రమించుకున్న భూములపైన ఎంక్వయిరీ చేసి భూములు లేని పేద ప్రజలకు ఇచ్చి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన భూములను పెద్దలు భూ బకాసురులుగా మారి తమ రాజకీయ పలుకుబడులను ఉపయోగించి రెవిన్యూ కార్యాలయంలో అంతా చక్రం తిప్పుతూ అధికారులకు లంచాలు ఇస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని వారన్నారు. అధికారులకు తెలిసినా కూడా వారి జోలికి వెళ్లకుండా నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎన్ని అర్జీలు పెట్టినా కూడా ప్రయోజనం లేదని అవి చెత్తబుట్టలకే పరిమితమయ్యాయి అని వారు వాపోతున్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త అధికారులైన మా సమస్యలను తీరుస్తారో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది అంటున్నారు. ప్రభుత్వాలు మాత్రం మాదిగలకు ఇచ్చిన భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవని చెప్తున్నా కూడా రాజకీయ పలుకుబడి ఉపయోగించి దౌర్జన్యంగా మాదిగల, పేద ప్రజల భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని వారు అంటున్నారు.

**పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న ఆ నాయకుడు ?**

**పార్టీ ఫిరాయింపు కోసం మంతనాలు?..**

**ముఖ్యమంత్రిని కలుస్తామంటున్న దళితులు**

30 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితుల దగ్గర నుండి దౌర్జన్యంగా తీసుకొని వైకాపా నుండి ఆ నాయకుడు టిడిపి పార్టీలోకి చెర్రీ భూములు కాపాడనుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుందని, అలా జరిగితే ఈ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఇలాంటి వారిని పార్టీలో ఏ విధంగా చేర్చుకుంటారని, దళితుల భూముల ఆక్రమించుకొని కోట్ల రూపాయలు సంపాదించుకునే వారికి తెలుగుదేశం అండగా ఏ విధంగా ఉంటుందని చంద్రబాబు నాయుడుని అడుగుతామన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకు వచ్చినప్పుడు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన చేసిన వ్యక్తి ఈ వ్యక్తి అన్నారు. ఇలాంటివారు పార్టీలు ఫిరాయింపులు తప్ప వేరేటి ఉండదని వారు అంటున్నారు. ఇలా పార్టీ ఫిరాయింపులను చేసేవారిని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఒప్పుకోరని వారు అంటున్నారు.

## దాడి కేసులో 5 మంది అరెస్ట్

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలం ఏకోపల్లె గ్రామంలో ఈ నెల 12 వ తేదీన స్థలం వివాదంలో మృతి చెందిన నారాయణ కేసులో 5 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు సిఐ శివశంకర్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరులోని పోలీస్ స్టేషన్ నందు మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఏకోపల్లె గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన హత్య కేసులో ఐదుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారిలో తలారి శివరామకృష్ణ, కలవరి నాగప్ప నాయుడు, బోయ వెంకట సుబ్బరాయుడు, భోగ్యం శ్రీనివాసులు, బోయ కేశవ నాయుడు అనే ఐదు మంది ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓహెచ్ఎస్ఆర్ మంజూరు పట్ల కృతజ్ఞతలు తెలిపిన గండి ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణ తేజ



చక్రాయపేట, మేజర్‌న్యూస్: గండి ఆలయ ప్రాంగణంలో లక్ష లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ నీటి ట్యాంకును నిర్మించేందుకు ఆమోదం తెలిపిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జడ్పీ ఛైర్మన్ రామ గోవిందరెడ్డి,జడ్పీ సీఈవో ఓబులమ్మలకు, కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, చక్రాయపేట వేంపల్లి జెడ్పిటిసిలు శివప్రసాద్ రెడ్డి, రవికుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గండి ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణ తేజ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గండిలో నీటి ట్యాంకు లేనందున విద్యుత్తు లేని సమయంలో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారన్నారు ఈ విషయంపై తాను చక్రాయపేట వేంపల్లి జెడ్పిటిసిలు శివప్రసాద్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి ల సహకారంతో ఎంపీ అవినాష్ రెడ్డి జెడ్పీ ఛైర్మన్ రావ గోవింద్ రెడ్డిలను కలిసి వినతి పత్రం సమర్పించానన్నారు. వారు కూడా జిల్లా కలెక్టర్ సీఈఓల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు చెప్పారు గురువారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో గండి క్షేత్రంలో ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి చేసేందుకు ఆమోదం తెలపడం హర్షదాయకమని చెప్పారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తాను ఆలయ పాలక మండలి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## ఏపీఆర్జేసీ, పాలిసెట్‌లో జెవివి విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ప్రొద్దుటూరు శాఖ నిర్వహించిన ఉచిత ఏపీఆర్జేసీ, పాలీసెట్ కోచింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు చక్కని ర్యాంకులతో ప్రతిభ చాటారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా గౌరవ సలహాదారులు గోపీనాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక జెవివి ఆఫీసు నందు గురువారం ఏపీఆర్జేసీ, పాలిసెట్ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఏ.పి.ఆర్.జె.సి. పరీక్షల్లో బి. సంజన రెడ్డి 365, ఎస్. హుసేన్ వల్లి 7867 ర్యాంకులు సాధించారని, అదేవిధంగా పాలిసెట్ లో యం. లోక్ నాథ్ 2080, జె. హరికేశవ రావు 2826, ఎస్.ఎస్. జుబేదా 5546, కె. యశ్వంత్ 6733, పి. హాసిని 7573, పి.వి. సాయిచరణ్ 7879 ర్యాంకులు సాధించారని, రాసిన ప్రతిఒక్కరూ క్వాలిఫై అయ్యారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా పాలిసెట్ కోచింగ్ ని గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, వారికి ఉచిత కోచింగ్ ని అందించడంతో పాటు గౌతమి ఇంజనీరింగ్ కాలేజీ సహకారంతో విద్యార్థులకు మెటీరియల్స్‌ని కూడా అందించామని వారు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఉచిత కోచింగ్ కి అనేకమంది ఉపాధ్యాయులు వారి మేధోసంపత్తిని అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు వేంపల్లి రాజశేఖర్, దేవానంద్, రాకేష్, గురు, మహమూద్, జి.టి. ఈశ్వరయ్య, తిరుమలకొండు, అల్లాబకస్, విద్యార్థులు హేమలత, హాసిని, సోయబ్, భరత్ నరసింహ, భువన్, భవేష్, గురుచందన, శిరీష, సుజిత, ఆస్ర, సారధి, తనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయాలు, సామెతలు మన సంప్రదాయాల ప్రతిబింబాలు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జాతీయాలు, సామెతలు మన సంప్రదాయాల ప్రతిబింబాలని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు తెలిపారు. గురువారం స్థానిక రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామెతలు భాషా సౌందర్యం, నీతి సూచన, అనుభవసారంతో మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించడంతో పాటు భాషకు పరిపుష్టిని కలిగిస్తాయని వివరించారు. విద్యార్థులకు సామెతలు, పొడుపుకథలు చెప్పి విశిష్టతను తెలిపారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్ లు నాగార్జున, అరవింద్ జిరాఫీ చెస్, క్యారమ్స్, ఖోఖో నేర్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, ఉపాధ్యాయులు ఓబులేసు, రవిశంకర్ రెడ్డి, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపవరం ఉప సర్పంచి ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా ఈసారి పూర్తి చేయాలి

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మే 19న గోపవరం ఉపసర్పంచి ఎన్నిక గోపవరం ఉపసర్పంచి ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా ఈసారి పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ లను కోరారు. గురువారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 27న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గోపవరం ఉప సర్పంచి ఎన్నిక నిర్వహించగా ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు వారికి మెజారిటీ లేకున్న వారి తరపు అభ్యర్థే ఉప సర్పంచి కావాలనే దురుద్దేశముతో అప్రజాస్వామికంగా వ్యవహరించారని గుర్తు చేశారు. వైసీపీ వార్డు మెంబర్లు పంచాయతీ కార్యాలయంలోకి ప్రవేశించకుండా పోలీసుల సమక్షంలోనే దాడి చేసి అడ్డుకున్నారన్నారు. నకిలీ వార్డు మెంబర్లతో కోరమ్ చూపి ఎన్నిక నిర్వహించాలని యత్నించగా, అక్కడ వార్డు మెంబర్లను గుర్తించే విధిలో వున్న సచివాలయ ఉద్యోగి మహేశ్వరి నకిలీ వార్డు మెంబర్లను గుర్తించిందని తెలిపారు. చివరకు టిడిపి వార్డు మెంబర్లు వారిలో వారే దూషణలకు దిగి మినిట్స్ బుక్ చించివేయడం, ఈ పరిణామాలతో ఎన్నికల అధికారి అస్వస్థతకు గురి కావడంతో ఆనాడు ఎన్నిక వాయిదా పడిందని గుర్తు చేశారు. కేవలం వైసీపీకి మెజారిటీ వుందని, గెలుపు వైసీపీ అభ్యర్థికే దక్కుతుందనే ఉద్దేశ్యంతోనే ఆనాడు గోపవరం ఉప సర్పంచి ఎన్నికను ఎమ్మెల్యే వాయిదా వేయించారని అన్నారు. ప్రస్తుతం తిరిగి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఈ సారైనా ఎన్నిక సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, గోపవరం సర్పంచి మోష, ఉప సర్పంచి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులలో చేర్పులు, మార్పుల సమస్యలను పరిష్కరించండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రకటించిన రేషన్ కార్డులలో చేర్పులు, మార్పులు ప్రక్రియను సులభతరం చేసి అన్ని సమస్యలను పరిష్కరించాలని పిసిసి సభ్యులు అన్వర్ గురువారం పోరుమామిళ్ల తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు మరియు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. కానీ గత ప్రభుత్వం లో పనిచేసిన వాలంటీర్ల వ్యవస్థ కారణంగానో లేదా సాంకేతిక సమస్య కారణంగానో ఒకరి రేషన్ కార్డులో వ్యక్తులు మరొకరి రేషన్ కార్డుల్లో చేరడం జరిగిందన్నారు. ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పాపాగ్నినది కట్ట దగ్గర రోడ్డు ప్రమాదం

**గాయాలైన లారీ డ్రైవర్‌ను రిమ్స్‌కు తరలింపు**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** పాపాగ్ని నది కట్ట దగ్గర గుజిరి లోడుతో వెళుతున్న లారీ ద్విచక్ర వాహనం ప్రవేట్ బస్సు ఢీకొన్న సంఘటనలో గురువారం సాయంత్రం పలువురికి గాయాలైనట్లు వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు, లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు తగలడం జరిగిందన్నారు లారీ క్యాబిన్ పూర్తిగా దెబ్బతిని లారీడ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో విషయం తెలుసుకుని సుమారు రెండున్నర గంట పాటు శ్రమపడి లారీ డ్రైవర్ను అందులో నుంచి బయటికి తీయడం జరిగిందన్నారు లారీ డ్రైవర్ను 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించినట్లు తెలిపారు ఈ సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు బస్సులో వెనక కూర్చున్న ఐదు మందికి గాయాలైనట్లు తెలిపారు.

## కళాశాలలో చేరే ప్రతి విద్యార్థి డిగ్రీతో పాటు ఉద్యోగంతో వెళ్లేలా చర్యలు

### ఎస్వీడిసి కరస్పాండెంట్ హరి నారాయణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చేరే ప్రతి విద్యార్థి డిగ్రీతో పాటు ఉద్యోగంతో వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ తెలిపారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీలో చేరిన ప్రతి ఒక్కరు కూడా డిగ్రీ పట్టాతో పాటు ఉద్యోగం కూడా పొందాలనే దృఢ సంకల్పంతో గురువారం ఈ విద్యా సంవత్సరం నుంచి వారితో ఒక ఎంఓయూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ దేశ్ పాండే స్కిల్లింగ్ కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ జాబ్ తెచ్చుకోవడానికి అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రముఖ కంపెనీలను కళాశాలకే క్యాంపస్ ఇంటర్వ్యూలకు తీసుకునేలా ఏర్పాటు చేస్తారని వివరించారు. గత 20 సంవత్సరాలుగా కళాశాల ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు మంచి అవకాశాలను కల్పించి ఇప్పుడు అటానమస్ స్థాయికి చేరిందని కావున చేరిన ప్రతి ఒక్కరూ ఉద్యోగంతో బయటికి పోయేలా కళాశాల నుంచి మంచి స్కిల్ నైపుణ్యాలను పెంపొందించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలియజేశారు. కాగా ఈ విషయమై సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యొక్క క్యాప్షన్ ఆడింగ్ పవర్ టు ఎడ్యుకేషన్ అని వీరవీరు విద్యకు అనేక పవర్స్‌ను విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరుగుతుందని, కాబట్టి ఈ విద్య సంస్థ నుంచి కాలేజ్ అటానమస్ అయ్యిందని, కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఉద్యోగాలతో డిగ్రీ పూర్తి చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పృథ్వీ నారాయణ, కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్, వైస్ ప్రిన్సిపల్ శారద భవాని, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో ఘనజీవామృతం ఘనమైన ఎరువు




**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని దిగువలింగాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కన్వర్జెన్సీ గ్రామసభ రైతుల అవగాహన సదస్సులో భాగంగా రెండో రోజు గురువారం రామాంజనేయులు రెడ్డి కలములో ఘనజీవామృతం తయారు చేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కావలసిన పదార్థాలు 2 కజీలు, బెల్లము, 2 కజీలు, శనగపిండి, కావలసినంత గోమూత్రం, గుప్పెడు పుట్ట మట్టి లేదా కొండ మట్టి తీసుకొని ఆవు మూత్రమును బెల్లమును మట్టిని ఒక పాత్రలో కలుపుకొని, అలాగే ఇంకో పాత్రలో సెనగపిండిని ఆవు మూత్రంతో కొంచెం గట్టిగా కలుపుకొని, పల్చగా పేడను సంచి పై పరుచుకొని దానిమీద పాత్రల్లో కలిపినటువంటి బెల్లము, పిండి ద్రవణాలను పేడ పై అంతా కలిఎనట్టు పోసి బాగా పేడను ద్రావణాన్ని బాగా కలపవలెను తరువాత చిన్న చిన్న పిడకలుగా చేసి నీడలో ఆరబెట్టుకొని అందులోని తేమంతా ఆవిరై పోయి పేడ పిసికితే పౌడర్‌గా మారినప్పుడు గోనె సంచిలో పోసుకుని ఆరు నెలల వరకు భూమిలో ఏ పంటకైనను వాడుకోవచ్చును. ఒక ఎకరాకి 400 కేజీల ఘనజీవామృతం సరిపోతుంది.ఈ విధంగా తయారు చేసుకోవడం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి, దిగుబడి బాగా పెరుగుతుందని, మొక్క ఏ పుగా పెరుగుతుంది,రసాయనిక ఎరువులకు బదులుగా ఈ ఘనజీవామృతాన్ని వాడుకొని రసాయనిక ఎరువులను స్వస్తి పలికి భూమిని, ప్రకృతిని, ప్రకృతిలోని ప్రతి జీవి ఆరోగ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు, పకృతి వ్యవసాయ సిబ్బంది లింగాల మండల ఇన్చార్జి జయ నాయక్, డిఎంఎంటి యామిని లత, ఐసిర్‌పి, లు శశికళ, పివి రమణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మహానంది పల్లె గ్రామానికి చెందిన బుజవేముల శివానందరెడ్డి 25 స0 గురువారం ఉదయం బెంగళూరులో కేఆర్ పురం సమీపంలో రైలు కిందపడి మృతి చెందాడు ఇతను తొమ్మిది నెలల క్రిందట పోరుమామిళ్ల మండలంలోని ఒక గ్రామంలో వివాహమైంది మృతుని తల్లి 15 స0 క్రితం మృతి చెందింది ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడం పట్ల తండ్రి పుల్లారెడ్డి శోకసముద్రంలో మునిగిపోయాడు మహానంది పల్లె గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి

## డాక్టర్ ఎన్.తులసి రెడ్డిని శాలువా కప్పి సత్కరిస్తున్న ఖాజీపేట మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఖాజీపేటలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ యన్. తులసిరెడ్డి కాజీపేటకు చేరుకుని ఖాజీపేట మండల అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర బాబు పాలన లో సంపద సృష్టించడం బదులు సంపద ఆవిరి అయిపోతోందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఎద్దేవా చేశారు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు సంపద సృష్టిస్తా అని పదేపదే చెబుతూ ఉంటారు.కానీ ఆచరణలో మాత్రము రివర్స్ గేర్ లో సంపద ఆవిరి అయిపోతోందని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర రెవిన్యూ రాబడి రు 1,73,963 కోట్లు కాగా 2024-25 లో రు 1,68,443 కోట్లు మాత్రమే .రు5,520 కోట్లు తగ్గింది. స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ద్వారా 2023-24లో రు 9,542 కోట్లు రాగా,2024-25 లో రు 8,837 కోట్లు మాత్రమే వచ్చింది.అమ్మకం పన్ను 2023-24 లో రు 18475 కోట్లు రాగా 2024-25 లో రు 17,422 కోట్లు మాత్రమే వచ్చింది. డబుల్ ఇంజన్ ట్రబులింజనుగా తయారైందని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.కేంద్రం నుండి గ్రాంట్ 2023-24 లో రు 34,698 కోట్లు రాగా 2024-25 లో కేవలం రు 20,145 కోట్లు మాత్రమే వచ్చింది.మూలధన వ్యయం 2023-24 లో రు 23,589 కోట్లు కాగా 2024-25 లో రు 29,176 కోట్లు మాత్రమే. కాగ్ చెప్పిన పై అంకెలు కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. ఇప్పటికైనా ఒట్టి మాటలు కట్టి పెట్టి సమర్థవంతంగా పరిపాలించాలని తులసి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖాజీపేట మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఫయాజ్,హాజీ గౌస్, రమణ,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌ను కలిసిన టిడిపి నాయకులు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొంకుల రామకృష్ణ, కొమ్మూరి శ్రీనివాసులు తెలుగు యువత నాయకులు కొంకుల రవి కుమార్ లు ఆయనను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు నూతనంగా కడప డిసిసిబి చైర్మన్ అయినందుకు సంతోషంగా ఉందని ఆయనకు అభినందనలు తెలిపారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మే 20న జయప్రదం చేయండి

### ఏఐటియుసి,సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించే విధంగా 4 లేబర్ కోడ్లు నురద్దు చేయాలనిమే20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి,సిఐటియు కార్మిక సంఘాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు సమాన పని కి- సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షణ కోసం, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని మరియు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటియుసి- సిఐటియు ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో స్థానిక ఏఐటియుసి కార్యాలయం నందు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి రమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు లు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం మీద బహుముఖ దాడి చేపట్టిందన్నారు. 95 శాతంగా ఉన్న కార్మికులకు తీవ్రమైన నష్టం చేకూర్చే విధంగా కార్మిక చట్టాలు,హక్కులపై దాడి చేస్తున్నారని, కార్మికులకు ప్రశ్నించే హక్కు లేకుండా,పని గంటలతో సంబంధం లేకుండా కార్మికులను కట్టు బానిసలుగా చేసే పరిస్థితి నేడు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. అనేక పథకాల్లో ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ పథకాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు లేవని, ఉద్యోగ భద్రత లేకుండా అభద్రతతో జీవిస్తున్నారన్నారని, సాధించుకున్న చట్టాలను, హక్కులను, సమ్మె చేసే హక్కును, కనీస వేతనాలు సాధన కోసం, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం మే 20 తేదీన జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను పట్టణంలోని ఉద్యోగ- ఉపాధ్యాయ, కార్మిక,కర్షక, మేధావులు, వ్యాపారులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతూ ఓబులేసు, పట్టణ నాయకులు నాగరపు సత్యరాజు, అమిలిపోగు బాబు,దియ్యాల వెంకటేశ్వర్లు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ఈర్ల నగేష్,పట్టణ నాయకులు రషీద్,తంబీ,వెంకటేష్,పడిగే వెంకటరమణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్లో గుడిపాడు శంకరాచార్య హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### కరస్పాండెంట్ రామమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ విజయలక్ష్మి




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** పాలిసెట్లో గుడిపాడు శంకరాచార్య ఐస్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ మూల రామమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి. గురువారం వారు మాట్లాడుతూ14వ తేదిన బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రకటించిన పాలీసెట్ పరీక్షా ఫలితాలలో గుడిపాడు గ్రామంలోని శ్రీ శంకరాచార్య హై స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపించారని పాఠశాల కరస్పాండెంట్ మూలే.రామ్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి లు ఒక ప్రకటన తెలిపారు. గుడిపాడు గ్రామానికి చెందిన పీ జితేంద్ర 120 కి 110 మార్కులు సాధించి దువ్వూరు మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా రికార్డ్ సృష్టించారు. తర్వాత దువ్వూరు కు చెందిన మనోజ్ కుమార్ నాయుడు 99 మార్కులు ,చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన నారుపల్లె వర్ణిక 89 మార్కులు సాధించారని వారు తెలిపారు. వీరు ముగ్గురు కూడా పదవ తరగతి ఫలితాల్లో కూడా దువ్వూరు మండల ఫస్ట్, థర్డ్ లో నిలిచారని పాలిటెక్నిక్ లోకూడా మంచి ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, మేధావులు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు

## పాలీసెట్‌లో మెరిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ విద్యార్థులు

### ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంకి కృతజ్ఞతలు తెలిపిన సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు



**పులివెందుల మేజర్‌న్యూస్:** స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్ ప్రవేశాలకు పాత రమణప్ప సత్రం పాఠశాలలో నిర్వహించిన ఉచిత కోచింగ్ నందు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లింగాల మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య, జెఎన్ టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేషమహేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, విజయానందన్ రెడ్డి, రామాంజనేయులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు ల చేతులమీదుగా జ్ఞాపికలు, బహుమతులు అందజేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ పేద విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా వేసవి లో సైతం తమ సొంత పనులు మానుకుని కోచింగ్ ఇచ్చిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు రామలక్ష్మణ్ రెడ్డి, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, సేవాసమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

**పాలీసెట్ ఈ సంవత్సరం పాలీసెట్ లో ఉత్తమ ర్యాంకర్‌లు వీరే**

సుందరేశ్వర్ - 110/120= 1642, పురందేశ్వరి - 106/120= 2462, సాత్విక్ రెడ్డి- 106/120= 2490, నాగ శ్రీ వర్షిణి- 103/120= 3558, శ్రావణి - 100/120= 4720, సుహానా - 99/120= 4890, జ్యోష్న - 96/120= 6122, హాసిక - 95/120= 6424, భావన మాధురి 95/120= 6496, మోహిత్ రెడ్డి- 95/120= 6672, రూపరెడ్డి- 94/120= 7095, దుర్గా నాగేంద్ర - 94/120= 7124, యామిని-92/120=7964, వైష్ణవ్- 91/120= 8300, భవ్య- 89/120= 9203, ప్రణతి - 87/120= 10604లు ర్యాంకులు సాధించారు.




## 3వ జాతీయ టెక్వాండో శిక్షణ సెమినార్‌లో పోరుమామిళ్ల క్రీడాకారులు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఈ నెల 12వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు విజయనగరం రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరుగుతున్న 3 వ జాతీయ తైక్వాండో ఫైట్ టెక్నిక్ సెమినార్‌లో పోరుమామిళ్ల తైక్వాండో అకాడమీకి చెందిన క్రీడాకారులు తస్లీమ్, నిఖిల్, దినేష్‌లు పాల్గొన్నట్లు కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సెమినార్‌కు కోచ్‌గా ఇరాన్ దేశం నుంచి వరల్డ్ ఛాంపియన్ షిప్ ప్లేయర్ అబ్బాస్ షేకి ఇంటర్నేషనల్ కోచ్ రావడం జరిగింది. నాలుగు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమం నిర్విరామంగా జరిగిందని తెలిపారు. ఈ సెమినార్ ఆంధ్ర,తెలంగాణ, కేరళ రాష్ట్రాల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నట్లు మాస్టర్ తెలిపారు.

## స్టేట్ హజ్ హౌస్ కమిటీ కార్యాలయంలో బోర్డు సమావేశం

### ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రలకు వెళ్లే యత్రికుల ప్రయాణ సౌకర్యాలు, భోజన సదుపాయలు పై చర్చ

### స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** విజయవాడ లబ్బిపేట్ ఏరియాలో గల స్టేట్ హజ్ హౌస్ కమిటీ కార్యాలయం నందు నిర్వహించిన బోర్డు మీటింగ్ నందు స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా హాజరయ్యారు. హజ్ కమిటీ చెర్మెన్ హస్సన్ భాషా అధ్యక్షతన నిర్వహించిన బోర్డు మీటింగ్ కు ఏపీ లోని అన్ని జిల్లా ల డైరెక్టర్లు హాజరయ్యారు. హజ్ కమిటీ డైరెక్టర్లు అందరు కలిసి కమిటీ యొక్క సభ్యులందరు మొదటి సారిగా దిగిన చిత్రపటాన్ని చెర్మెన్ హస్సన్ భాషా కి బహుకరించారు.అనంతరం ఈ నెల 18 వ తేదీ ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి హజ్ యాత్రలకు వెళ్లే యత్రికుల ప్రయాణ సౌకర్యాలు, భోజన సదుపాయలు గురించి చర్చించారు.హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులను విజయవాడ లోని తుమ్మలపల్లె కలక్షేత్రం లో వసతులను కూర్చారు. కలక్షేత్రం నుండి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లి అక్కడి నుండి మక్కా మదీనాకు చేరే అన్ని సౌకర్యలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారని చెర్మెన్ హాసన్ భాషా మీటింగ్ నందు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ మెంబర్లు మరియు ఈఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సమ్మర్ క్యాంపుల వల్ల విద్యార్థులలో సృజనాత్మకత వృద్ధి




**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల ప్రభుత్వ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో ఈరోజు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న విజ్ఞానము వినోదము వికాసం పేరుతో కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో సైన్స్ పరికరాలతో అనేక ప్రయోగాలు అలాగే సైన్స్ మ్యాజిక్కులు చేసి పిల్లలతో చేయించి వాటి వెనక ఉన్న సైన్ సూత్రాలను పిల్లలకి అర్థం అయ్యేటట్లు వివరించారు మాయలు మంత్రాలు పేరుతో కొంతమంది అమాయకులను ఎలా మోసం చేస్తున్నారో వాటి నెల గుర్తించాలో పిల్లలకు నేర్పించారు ఇటువంటి సమ్మర్ క్యాంపులు నిర్వహించడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత పెంపొందించవచ్చు అన్నారు. కావున ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలని ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు అలాగే శాఖ గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవిమాట్లాడుతూ వేసవి సెలవులలో ప్రతిరోజు గ్రంథాలయంలో వేసవి శిబిరంలో వివిధ మనోవికాస కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ అందులో పాల్గొనాలని విద్యార్థులను పాఠకులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలీ సెట్ లో శ్రీనివాస పాఠశాల విద్యార్థి ప్రతిభ




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పాలీ సెట్ లో శ్రీనివాస పాఠశాలకు చెందిన విద్యార్థి అరవింద్ రెడ్డి ప్రతిభ చాటినట్లు అ పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, డైరెక్టర్ పాలగిరి చంద్రబాబు తెలిపారు. గురువారం విడుదలైన పాలీ సెట్ ఫలితాల్లో అరవింద్ రెడ్డి కి 120 మార్కులకు గాను 109 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. దీంతో అరవింద్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో 1882 ర్యాంకు వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి కోచింగ్ లేకుండా పాలీ సెట్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చాటినట్లు చెప్పారు. పదోతరగతి పరీక్షల్లో కూడ 600కు 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. పాఠశాల శ్రమకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. గురువారం పాలీసెట్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థి అరవింద్ రెడ్డికి కరస్పాండెంట్ కేశవులు అభినందించారు.

# కాటన్ దొర జలహితుడు, జనహితుడు

## పిసిసి అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** సర్ ఆర్థర్ కాటన్ దొర జలహితుడు, జనహితుడని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లెలో కాటన్ దొర 222 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాటన్ దొర ఆంగ్లేయుడైనప్పటికీ సమాజ సేవ పరమావధిగా భావించి భారతీయుల, ప్రత్యేకించి ఆంధ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు చెప్పారు. 1847-1852 మధ్య కాలంలో గోదావరి నది మీద ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి క్షామ పీడిత ప్రాంతమైన గోదావరి జిల్లాలను సస్య శ్యామలం చేసి దుఃఖ దాయిని అయిన గోదావరి నదిని సుఖ దాయినిగా చేశారని తెలిపారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మాణం, కావేరి నదిపై ఆనకట్ట నిర్మాణం కాటన్ దొర కృషి వల్లనే అన్నారు. 1863-1870 మధ్య కాలంలో కర్నూల్ - కడప కాలువను నిర్మించి కర్నూల్, కడప జిల్లాలలో కొంత ప్రాంతానికి సాగు నీరు, త్రాగునీరు అందించడమే కాక తుంగభద్ర, పెన్నా నదుల అనుసంధానంతో నదుల అనుసంధానంకు శ్రీకారం చుట్టారని చెప్పారు. కాటన్ దొర స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం బడ్జెట్ లో 15 నుంచి 17 శాతం సాగునీటి రంగానికే కేటాయించి ఖర్చు చేసేవారని చెప్పారు. శ్రీశైలం, సాగర్, ప్రకాశం బ్యారేజ్, ధవళేశ్వరం బ్యారేజ్‌లను నిర్మించి ఆంధ్రప్రదేశ్ ను కాంగ్రెస్ పార్టీ అన్నపూర్ణగా మార్చిందని చెప్పారు. జలయజ్ఞం క్రింద పలు ప్రాజెక్టులలో సింహ భాగం పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని అభివర్ణించారని తెలిపారు. తెలుగు దేశం, వైకాపా ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల, పెండ్లిమర్రి, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య, వేమా రాజా, రవి, సాయి పాల్గొన్నారు.

# కార్డుదారులకు రేషన్ బియ్యం అందజేయాలి

## తాహసిల్దారు హరినాథ్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యాన్ని డీలర్లు సరఫరా చేయాలని తాహసిల్దారు హరినాథ్ రెడ్డి ఆదేశించారు. గురువారం వేంపల్లెలోని రేషన్ షాపులను తాహసిల్దారు హరినాథ్ రెడ్డి తనీఖీలు చేపట్టారు. అలాగే బియ్యం స్టాక్ ను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే నిత్యావసర సరుకులను ప్రతి కార్డు దారునికి సకాలంలో అందజేసి డీలర్లు ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. బియ్యం పంపిణీలో ఆక్రమణలకు పాల్పడితే అలాంటి డీలర్లుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తూకల్లో కూడ మోసం చేయకుండా ప్రజలకు బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ప్రజల నుండి పిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రేషన్ డీలర్లుపై ఉంద న్నారు. బియ్యం పంపిణీ కావడం లేదని కార్డుదారుల నుంచి పిర్యాదులు వస్తు న్నాయని చెప్పారు. బియ్యం నిల్వ ఉన్న డీలర్లు అందరూ బియ్యం పూర్తిగా అయి పోయే వరకు పంపిణీ చేయాలని చెప్పారు. ఈయన వెంట ఆర్ఐ లోకేష్, డీలర్ ఈశ్వరయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు.

# నా కుటుంబానికి హారతి, తీర్థ ప్రసాదాలు నిషేధించడం సమంజసమా!

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిరసన కార్యక్రమం
## గొర్ల మందల సత్యనారాయణ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :**తన కుటుంబానికి హారతి తీర్థప్రసాదాలు ఇవ్వకుండా నిషేధించడం ఎంతవరకు సమంజసం అని పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కులానికి చెందిన వ్యాపారి గొర్ల మందల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శ్రీ వాసవి కన్య పరమేశ్వరి ఆలయంలో నిరసన దీక్ష చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం తమకు ఆలయంలో తీర్థ ప్రసాదాలు, హారతి, టెంకాయ, ఇళ్లలో జరిగే పూజ కార్యక్రమాలను నిషేధించడం ఏమిటని బాధను వెళ్ళబుచ్చారు. కొన్ని నెలల క్రితం ఆలయ భూములు అమ్మే విషయంలో ఇరువురు ఘర్షణ పడగా ఒకరికి మద్దతు తెలిపానని మనసులో పెట్టుకొని తనపై బహిష్కరణ ఆస్త్రాన్ని ఉపయోగించారన్నారు. కమిటీ వారు తనపై తీసుకున్న నిర్ణయాన్ని మనస్థాపం చెంది నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్గొనడంతో తనభార్య కుమారుడు ఆస్పత్రిలో చూపించి చికిత్స చేయించారన్నారు. ఇప్పటికైనా పట్టణంలోని ఆర్యవైశ్య కమిటీ వారు స్పందించి హారతి, తీర్థప్రసాదాలు మరియు తదితర పూజా కార్యక్రమాలలో తమ కుటుంబం పాల్గొనేటట్లు అవకాశం కల్పించి న్యాయం చేయాలన్నారు.

# బస్టాండ్ వేలంపాట సాగేందుకు, సర్కారు వారి వేలంపాటే కీలకం

**ముదునూరు మేజర్‌న్యూస్:** వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తున్న ముద్దనూరు బస్టాండ్ వేలంపాటకు, వాయిదాలు పడకుండా సాగాలంటే సర్కారు వారు మొదలుపెట్టే సర్కారు వారి వేలంపాటే కీలకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాటకు సర్కారు వారు మొదలుపెట్టే సర్కార్ వేలంపాట మొత్తం ఎక్కువగా ఉన్నదని, వేలం పాటల్లో పాల్గొనేవారు భావించిన కారణంగానే, ముద్దనూరు బస్టాండ్ వేలంపాట జరగకుండా పోయిన విషయం తెలిసిందే. దీంతో వేలంపాటల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల వారెవరు రాకపోవడంతో, డిపాజిట్ ను చెల్లించని కారణంగా, గతంలో ముద్దనూరు బస్టాండ్ వేలంపాట వాయిదాల మీద వాయిదాలు పడుతూ రావడం జరిగింది. ఈ బస్టాండ్ వేలం పాటకు ఇప్పటివరకు నాలుగు సార్లు వేలం పాటలను నిర్వహించినప్పటికీ నాలుగు సార్లు వాయిదా పడడం జరిగింది. ఇది ఇలా ఉండగా ఈ బస్టాండ్ వేలం పాటకు గతంలో మాదిరి ప్రస్తుతం అనుకూల పరిస్థితులు లేవని వేలం పాటల్లో పాల్గొనాలని ఆసక్తి గల వారి నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఎక్కువ మొత్తం కు వేలం పాటను పాడి దక్కించుకున్న అప్పట్లో ఆ పరిస్థితులు అనుకూలంగా ఉండేవని, అయితే ప్రస్తుతం అననుకూల పరిస్థితులు ఉన్న కారణంగా ఒకవేళ అధిక మొత్తంతో వేలంపాటను పాడి దక్కించుకున్నా, అంత మొత్తం తిరిగి వసూలు కాదని, నష్టపోవాల్సి వస్తుందని వేలం పాటల్లో పాల్గొనదలిచేవారు భావిస్తున్న కారణంగా, వేలం పాటను పాడేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో ముద్దనూరు బస్టాండ్ వేలంపాట ముందుకు సాగకపోవడం జరిగింది. ఫలితంగా బస్టాండ్ వేలంపాటకు వాయిదాలు తప్పని పరిస్థితి అయింది. దీంతో ఈ వేలం పాటల్లో ముద్దనూరు బస్టాండ్ వేలంపాట ద్వారా ముద్దనూరు గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయానికి బ్రేక్ పడింది. ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన అన్ని వేలం పాటల కంటే, కేవలం ఒక్క ముద్దనూరు బస్టాండ్ వేలంపాట ద్వారానే ముద్దనూరు గ్రామపంచాయతీకి అత్యధిక ఆదాయం రావడం జరుగుతుంది. ముద్దనూరు గ్రామపంచాయతీ సంబంధించిన బస్టాండ్ వేలం పాటకు, ప్రస్తుతం ఉన్న ఈ అననుకూల పరిస్థితుల దృష్ట్యా, ముద్దనూరు గ్రామపంచాయతీ అధికారులు ప్రారంభించే సర్కార్ వేలంపాట మొత్తాన్ని తగ్గించి, వేలం పాటను నిర్వహించాలన్న అభిప్రాయాలు వేలం పాటల్లో పాల్గొనదలిచే వారి నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాటతోపాటు, జంతువధ శాల వేలంపాటను కూడా ఈనెల 17న, సాయంకాలం 3 గంటలకు, ముద్దునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనదలచేవారు తమను సంప్రదించవచ్చు అని ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు తెలిపారు. దీంతో ఈ నెల 17న ముద్దనూరు గ్రామపంచాయతీ కి సంబంధించిన బస్టాండ్ వేలంపాట అలాగే జంతువధ శాల వేలంపాటలను నిర్వహించడం జరుగుతుంది.

# ఆరోగ్యం పట్ల బాలికలు జాగ్రత్తలు వహించాలి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆరోగ్యం పట్ల టీనేజ్ లో ఉన్న బాలికలు జాగ్రత్తలు వహించాలని హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం అన్నారు. గురువారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హరిజనవాడ, వేంపల్లె 1లోని అంగన్వాడీ కేంద్రంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ పై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. టీనేజ్ వయస్సులో గర్భవతి కావడం మంచిది కాదన్నారు. 13 సం నుండి 19 సం మధ్య ఉండే వయస్సు గల బాలికలను టీనేజర్స్ అంటారని చెప్పారు. టీనేజ్ వయస్సులో ఉన్న బాలికలకు శరీరంలో మార్పులు అనేవి ఉండవని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ కావడం పట్ల పిల్లల చదువు ఆగిపోవడంతో పాటు ఆర్థికంగా ఇతరులపై ఆధార పడతారని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలో నెలలు నిండకుండానే కాన్పు కావడం జరుగుతుందని చెప్పారు. రక్తహీనత, పోషకాహార లోపం, కాన్పు సమయములో రక్త స్రావం, కాన్పు తర్వాత రక్త స్రావం జరగడం లాంటివి ఉంటాయని చెప్పారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగవచ్చు అన్నారు. గర్భవతి కావడానికి సరి అయిన వయస్సు 20 నుండి 30 సంవత్సరాలు అన్నారు. గర్భం దాల్చే వయస్సు కంటే తక్కువగా ఉన్నప్పుడు పూర్తిగా శరీరం ఎదుగుదల లేకుండా ముందే ప్రెగ్నెన్సీ అయితే దానిని టీనేజ్ ప్రెగ్నెన్సీ అంటారని చెప్పారు. బాల్య వివాహాలు అనర్థాలకు దారి తీస్తాయాని చెప్పారు. బాల వివాహలు చేపట్టడం చట్ట రీత్యా నేరమని చెప్పారు. బాల్య వివాహాలు చేసిన తల్లితండ్రులు, పురోహితులకు, ప్రోత్సహించిన బంధువులకు చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జి. లక్ష్మీ దేవి, ఎ.లక్ష్మీ దేవి, మహిళా పోలీసు అర్చన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవనవేదం రామాయణం

## సరస్వతి విద్యా మందిరంలో రాముని విశిష్టత కార్యక్రమం
## శ్రీమాన్ శ్రీరామ చక్రధర్
## ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ యు.మీనాక్షి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణములోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరం గురువారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో తవాస్మి అనే సంస్థ వారు అయిన శ్రీమాన్ శ్రీరామ చక్రధర్, శారదా దీప్తి, జాహ్నవి, వీరందరూ కలిసి పిల్లలకు రామాయణం ఆధారంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ జీవనవేదం రామాయణం అంటూ రామాయణంలోని ఒక ఘట్టం ఒక పాత్ర మనకు ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో సవివరంగా వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి రాముని యొక్క విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులు మంచి నడవడిక ద్వారా ఎటువంటి ఫలితాలను పొందగలరో ఆయన తెలియజేశారు. హనుమంతుడు లంకను దాటడానికి ఎన్ని కష్టాలను అధిరోహించాడో మన జీవితంలో కూడా ఉన్న కష్టాలను అధిరోహించడం ద్వారా మనిషి కూడా గెలుపును సాధించవచ్చు అన్నారు. విద్యార్థులకు ఇలా ఎన్నో ఉదాహరణలతో ప్రొజెక్టర్ ద్వారా సులభ పద్ధతిలో అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ యు.మీనాక్షి , శ్రీ సరస్వతీ విద్యా మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ సరిత మాట్లాడుతూ తవాస్మి సంస్థ వారైనా శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ , బిట్స్ పిలాని లాంటి యూనివర్సిటీలో చదువుకొని సాఫ్ట్వేర్ జాబ్ చేశాడు. చేతినిండా పని చదువుకు తగ్గ కొలువు ఆయన ఏదో అసంతృప్తి. ఆ అన్వేషణ లోని ఆర్జనకన్నా ఆత్మసంతృప్తి ముఖ్యమనుకొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టాడు. పది సంవత్సరాల పైగా రీసెర్చ్ చేసి తవాస్మి అనే పుస్తకాన్ని సమాజానికి అందించారు. ఈ పుస్తకాన్ని నవంబర్ 2020లో అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు .ఆ తర్వాత మనస్వి ,తపస్వి, వైదేహి అనే పుస్తకాలను కూడా మనకు అందించారు .ప్రపంచంలో నలుమూలల ఈ పుస్తకాలు 50,000 పైగా పాఠకులకు చేరి వారు ఆదరాభిమానలను అందాయని ఆమె తెలిపారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

### భక్తులకుఅన్నదాన కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్ర నామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూపల్లెలో నిలిచి పోయిన రోడ్డు పనులు

### -రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు -అవస్థలు పడుతున్న ప్రజలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మండలంలోని అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని తూపల్లెలో రోడ్డు పనులు నిలిచి పోయాయి. దీంతో కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై మడుగుల వర్షపు నీరు నిలిచి పోయింది. రోడ్డుపై వర్షపు నీరు నిలిచి పోవడంతో అ రహదారిలో వెళ్లే రైతులు, ప్రజలు అవస్థలు పడుతూ వర్షపు నీటిలోనే నడుస్తున్నారు. కొన్ని ఎళ్ళ నుండి తూపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో సిమెంట్ వేయాలని టిడిపి నేతలు ఎమ్మెల్సీని కోరడంతో రూ 10 లక్షలతో సిమెంట్ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో సిమెంట్ రోడ్డు పనులు చేసేందుకు కంకరను కూడ తొలి పనులు చేసేందుకు సిద్ధం చేశారు. అయితే టిడిపికి చెందిన మరో వర్గం నేతలు రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నారు. దీంతో రోడ్డు పనులు జరగకుండా నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో పాఠశాలలు తెరిచిన తర్వాత విద్యార్థులు కూడ మురికి నీటిలోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. పాఠశాల వద్ద సిమెంటు రోడ్డు వేస్తే అ ప్రాంతంలో ఉన్న కొన్ని వీధుల్లోని నీరు పోయేందుకు అవకాశం ఉండదని అ నీరు పోయే విధంగా పనులు చేసిన తర్వాత ప్రధాన రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేయాలని మరో వర్గం నేతలు అంటున్నారు. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా ఉండేందుకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలిగేందుకు సిమెంట్ రోడ్డు వేస్తే బాగుంటుందని అ గ్రామంలోని మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి వర్గ పోరుతో అరకొరగా జరుగుతున్న అభివృద్ధి పనులకు చెందిన సిమెంట్ రోడ్డు పనులు అగిపోవడం జరిగింది.

# అద్దె బకాయిల నేపథ్యంలో మళయాల స్వామి బిఈడి కళాశాల సీజ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలో నిర్వహిస్తున్న శ్రీ మళయాల స్వామి బిఈడి కళాశాల నిర్వాహకులు దేవాదాయశాఖకు 2019 నుండి బాడుగలు చెల్లించకపోవడంతో గీతాశ్రమం ఈఓ కళాశాలను సీజ్ చేసారు. కళాశాల నిర్వాహకులు బకాయి వున్న బాడుగ చెల్లించాలని ఈఓ రామాచంద్రాచార్యులు నాలుగు సార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో ఈఓ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసికొని వచ్చి కళాశాల సీజ్ చేసారు. ఈఓ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు సంవత్సరాల పాటు మళయాల స్వామి బిఈడి కళాశాల వారి బాడుగ బకాయి వుందని, ఎన్ని సార్లు చెల్లించాలని తెలిపినా స్పందించ లేదని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు కళాశాలను సీజ్ చేసినట్లు వివరించారు.

# అశ్వ వాహనంపై చెన్నకేశవ స్వామి

### ఉభయ దారులకు శేష వస్త్రం స్వామివారి మెమొంటో ప్రధానం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి అశ్వ వాహనంపై వెల్లాల పుణ్యక్షేత్రంలో ని ఆలయ మాడవీధుల్లో ఉత్సవం నిర్వహించారు స్వామివారు ప్రత్యేక అలంకరణలో వాహన సేవ వైభవంగా జరిగింది రోజుకు ఒక వాహన సేవల్లో దర్శనమిస్తున్న స్వామివారి ఉత్సవాల్లోపెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తరిస్తున్నారు ఎనిమిదవ రోజు ఉదయం పల్లకి సేవ రాత్రి అశ్వవాహన సేవలు బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు స్వామివారి సేవలో పాల్గొనే ఉభయ దారులకు దేవస్థానం తరపున శేష వస్త్రం స్వామి వార్ల మెమొంటోను అందించారుస్వామివార్లకు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాం జరిగింది ఈ ఉత్సవంలో ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి నరసింహారెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు పాల్గొన్నారు

# చెన్నకేశవ స్వామి ఆస్థుల వేలం పాట నిర్వహించిన దేవస్థానం ఈవో



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం భూముల వేలం పాటను ఆలయ ప్రాంగణంలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి ఆర్.విశ్వనాథరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోరగుడి గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ భూములను బహిరంగ వేలంలో 2025-2026 నుంచి 2027 -2028 అనగా మూడు సంవత్సరాలకు కౌలుకు ఇవ్వడం కోసం గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో వేలం ఏర్పాటు చేశామని, ఈ వేలంపాటలో ఆలయ భూములైన సర్వే నంబర్ 69 విస్తీర్ణం 1-96 ఎకరాల భూమిని హెచ్చు పాట దారుడు చల్లా వెంకటరామిరెడ్డి రూ.13,000 రూపాయలకు వేలం పాట పాడి మూడు సంవత్సరాలకు సంవత్సరానికి రూ.13,000 చొప్పున దేవదాయ శాఖకు కౌలు చెల్లించే విధంగా భూమిని దక్కించుకోవడం జరిగింది,అయితే గతంలో ఈ సర్వే నంబర్ లో గల భూమి రూ.6000 మాత్రమే పలికింది. అలాగే సర్వే నంబర్ 184/1 లోబడి ఉన్న 1-48 ఎకరాల విస్తీర్ణం గల భూమి గతంలో రూ.4000 పలికిన వేలం పాట ఈ సంవత్సరం రూ.26,000 వేల రూపాయలు పాట పాడి హెచ్చు పాటదారుడైన టంగుటూరు నడిపి నరసింహ రెడ్డి మూడు సంవత్సరాలకు గాను సంవత్సరానికి రూ.26,000 వేల రూపాయల కౌలు దేవదాయ శాఖకు చెల్లించే విధంగా భూమిని దక్కించుకున్నారు, అనంతరం సర్వే నంబర్ 184/2 మరి యు 184/3 లోగల 2-32 మరియు 4-96 ఎకరాల విస్తీర్ణం గల భూములను టి.బాల సుబ్బారెడ్డి దేవదాయ శాఖకు సంవత్సరానికి రూ.50,000 గుత్త చెల్లించే విధంగా మూ డు సంవత్సరాలకు భూ ములను కౌలుకు దక్కిం చుకున్నారు, గతంలోఈ సర్వే నంబర్ లో భూమి రూ.5000 గుత్త మాత్రమే పలికింది. అలాగే సర్వే నంబర్ 228/2 లోగల 2-37 ఎకరాల విస్తీర్ణం గల భూమి గతంలో కేవలం రూ.5000 గుత్త పలికితే ఈ వేలం పాటలో అత్యధికంగా రూ. 1,70,000 పాడి హెచ్చు పాటదారుడైన సి.జె.కొండయ్య సంవత్స రానికి రూ.1,70,000 కౌలు గుత్త దేవాదాయశాఖకు చెల్లించేవిధంగా మూడు సంవత్సరాలకు భూమిని కౌలుకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో మోరగుడి గ్రామ ప్రజలు మరియు దేవదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 2 ముద్దాయిలకి గ్యాంబ్లింగ్ మట్కా కేసుల్లో పలువురికి జైలు శిక్ష..!

### అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్, అర్బన్ ఎస్సై సత్యనారాయణ

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 2 ముద్దాయిలను గ్యాంబ్లింగ్ మట్కా కేసుల్లో 13 మంది ముద్దాయిలను గురువారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బద్వేల్ కోర్టు నందు హాజరు పరచగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒక ముద్దాయికి ఏడు రోజులు మరో ముద్దాయికి పది రోజులు జైలు శిక్ష గ్యాంబ్లింగ్ కేసులోని13 మంది ముద్దాయిలకు ఒక్కరోజు జైలు శిక్ష విధించిన అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి ముకేష్ కుమార్ నిందితులకు శిక్ష విధించాలని తెలిపారు. కావున గ్యాంబ్లింగ్ మరియు మట్కా ఆడిన మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేల్ అర్బన్ సిఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

# మేయర్ పదవికి ఎమ్మెల్యే కుర్చీకి సంబంధం లేదు

### కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, సూర్యనారాయణ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** మేయర్ సురేష్ బాబు ను పదవి నుంచి తొలగిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారని, మేయర్ పదవి పోవడానికి, ఎమ్మెల్యే ఖుర్చీకి సంబంధం లేదని కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, సూర్యనారాయణ పేర్కొన్నారు. ద్వారకానగర్ లోగురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారైనా తప్పించుకోలేరు అని కూటమి ప్రభుత్వం నిరూపించిందని చెప్పారు. మేయర్ కు మారుడికి, భార్యకి పనులు కట్టబెట్టడమే పదవి పోవడానికి కారణమని అన్నారు. మున్సిపల్ యాక్ట్ 1955 ప్రకారము చర్యలు తీసుకున్నారని, కూటమి ప్రభుత్వం రాగానే చెత్త పన్ను రద్దు చేసిందని, దీంతో నగరపాలక సంస్థ పాలకవర్గం వైసీపీ ఉండడంతో ఇంటింటి చెత్తను సేకరించడం నిలిపి వేశారని, దిక్కు తోచని స్థితిలో ప్రజలు మేయర్ ఇంటి వద్ద చెత్త వేశారని చెప్పారు. అభివృద్ధి లేదని వైసిపి నాయకులు మాట్లాడడం అస్యాస్పందంగా ఉందన్నారు. వైసిపి ఏమి అభివృద్ధి చేసిందో చూపించాలని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తప్ప రాష్ట్ర బడ్జెట్ నుంచి ఏమి చేశారో చెప్పాలన్నారు. వైసిపి కంచుకోటలో మహిళా ఎమ్మెల్యే బద్దలు కొట్టడంతో దిక్కు తోచని స్థితిలో వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంచినీటి సమస్య, బుగ్గ వంక సుందరీ కరణ, భూగర్భ డ్రైనేజీ సమస్యలను వైసిపి పరిష్కరించలేకపోయిందని, రవీంద్ర నగర్ బుగ్గ వంక పై బ్రిడ్జిలు నిర్మించలేక చేతులెత్తేసారని, మహిళా ఎమ్మెల్యే వాటిని పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మేయర్ పదవిపై టిడిపికి ఏమాత్రం ఆశ లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పుర ప్రముఖులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి సోదరుడు కరుణాకర్ రెడ్డి కుమారుడు శివ సాగర్ రెడ్డి పెళ్లి కుమార్తె ధారా రెడ్డి వివాహం కన్నుల పండుగగా జరిగింది, ఈ వివాహ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు ఇరికిరెడ్డి జగన్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం చాలా గొప్పదని తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధు మిత్రులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాజాత ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి,ఆరోగ్య అవగాహన కార్యక్రమం కే.జయశంకర్ కళాజాత బృందం వారు చెన్నూరు పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆధునిక కళాజాత వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని సురక్షితం కాని లైంగిక సంబంధాలు కలుషిత రక్తాలు ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సురక్షితం కానటువంటి బ్లేడ్లు సిరంజీలు ద్వారా సోకే అవకాశం ఉందని ఇక ఏ రకంగానూ హెచ్ఐవి ఒకరి నుంచి ఒకరికి సోకదని ప్రభుత్వాసుపత్రుల నందు ఉచిత పరీక్షలు,హెచ్ఐవి పైన అవగాహన కల్పించబడును ఏఆర్టి మందులు ఐసిటిసి సెంటర్లు ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుందన్నారు.అలాగే హెచ్ఐవి పైన అనుమానం కలిగిన వ్యక్తుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1097 నంబర్ ఇవ్వడం జరిగిందని ఈ నెంబర్ 24 గంటలు అన్ని భాషల్లో పనిచేస్తుంది.ఎటువంటి ఖర్చు లేదని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు భారత ప్రభుత్వము హెచ్ఐవి యాక్ట్ చట్టం 2017ను ప్రవేశపెట్టారు.దీని ద్వారా హెచ్ఐవి బాధితులకు రక్షణ కల్పించినట్లుగా వారు కూడా సమాజంలో అందరి మాదిరిగానే జీవించే విధంగా ఈ చట్టం రక్షణ కవచం లాగా ఉపయోగించబడుతుంది కళాజాత బృందం అవగాహన పాటల ద్వారా, నాటికల ద్వారా,ఇంద్రజాల మహేంద్రజాలం ద్వారా ఆకట్టుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాజాత బృందము కే జయశంకర్,వై సుధాకర్,ఎం రాఘవేంద్రబాబు, కే జయరామయ్య, ఒ.ఆర్.డబ్లుస్ పి.ఇ.స్ పి.పద్మావతి ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కలసపాడు ఆర్సీఎం చర్చి వెనుక భాగంలో తెలుగు గంగా పిల్ల కాలువ నందు గుర్తుతెలియని మగ శవం లభ్యమయింది. అతని వయస్సు 60 నుంచి 65 సంవత్సరాలు ఉండును మృతుడు గత వారం రోజుల కాలువలో పడి ఉన్నట్లు సమాచారం అతను కాషాయ గుడ్డలు ధరించి ఉన్నాడు శవానికి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నది శవాన్ని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు కలసపాడు ఎస్ఐ తిమోతి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ళకు తరలించారు.

# కార్మిక హక్కుల పరిరక్షణపై.. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**కడప - మేజర్‌న్యూస్ :** నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నియంత పాలన కొనసాగిస్తున్నాడని, రాత్రికి రాత్రే కార్మికుల హక్కులకు భంగం కలిగేలా లేబర్ కోడ్స్ తెచ్చి కాషాయ పాలన కొనసాగిస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ దేశంలోనే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని, కార్మిక సోదరులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కడప నగరంలోని ఓంశాంతి నగర్ లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు సమ్మెకు సంబంధించిన పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిసి, యుటియుసి, ఏఐసిసిటియు నాయకులు జయవర్ధన్, సుబ్బారాయుడు, బందెల ఓబయ్య లు మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన అంతా కార్పొరేట్ కరణ,ప్రైవేటీకరణ, కాషాయీకరణ లక్ష్యాలతో ముందుకు పోతూ కార్మిక కర్షక రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ, కార్మికుల హక్కులకు బంగారం కలిగేలా లేబర్ కోడ్స్ తెచ్చి నియంతంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు వాపోయారు. దేశంలో కార్మికులకు నెలసరి వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికలను తక్షణమే ఆపాలని, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మోడీ కార్మికులకు రైతులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా కేవలం తన స్వార్ధలాభ ప్రయోజనాల కోసం, రాజకీయ కుటిలా ప్రయత్నాలను చేస్తూ దేశంలో అనిల్ అంబానీ ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపకపోతే మోడీ ప్రభుత్వాన్ని రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, కార్మికుల హక్కుల పరిరక్షణకై జరిగే దేశవ్యాప్త సమ్మెను అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వైవీయూ ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కెఎస్వీ కృష్ణారావు లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆచార్య పద్మ మాట్లాడుతూ ఏప్రిల్ లో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలు త్వరితగతిన విడుదల కు కృషిచేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కెఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ వై వి యు వి సి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మార్గదర్శకంలో పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం పూర్తి చేశామని తెలిపారు. ఎంఏ, తెలుగు, హిస్టరీ, పీఎస్ అండ్ పీఏ, ఎకనామిక్స్, ఉర్దూ ఎంకాం కోర్సులలో విద్యార్థులు వంద శాతం ఫలితాలను సొంతం చేసుకున్నారు. అఫిలియేటెడ్ కాలేజీల్లో ఎం కామ్ లో 96.30 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఎమ్మెస్సీ.. బోటని, బయోకెమిస్ట్రీ, జియాలజి,మ్యేథమ్యాటిక్స్, మైక్రోబయాలజి, కంప్యూటర్ సైన్స్, ఎన్విరాన్మెంటల్ సైన్సు, జెనెటిక్స్ అండ్ జీనోమిక్స్, ఫుడ్ టెక్నాలజీ , ఎంపీఈడీ కోర్సుల లో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు.ఫిజిక్స్, 90 శాతం, జువాలజి 96.97 శాతం, బయోటెక్నాలజి 97.62 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని సీఈ వివరించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఫలితాల కోసం https:www.yvuexams.in/results.aspx అనే వెబ్సైట్ ను సందర్శించాలని కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ సహాయ అధికారులు డాక్టర్ కె. శ్రీనివాసరావు, కామర్స్ సహ ఆచార్యులు డాక్టర్ జి.హరినాథ్ పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో పంటల ప్రణాళిక



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో పులివెందుల రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని ఆర్.తుమ్మలపల్లి గ్రామంలో రైతుల భాగస్వామ్యంతో భాగస్వామ్య గ్రామీణ గుణాత్మక విశ్లేషణ అనే సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికినాచురల్ ఫార్మింగ్ కోఆర్డినేటర్ శివార్జున రెడ్డి హాజరయ్యి రైతులతో గ్రామ పటం లో పంటలు సాగు చేసే భూముల రకాలు,పంటల రకాలను,పంటల విస్తీర్ణంను, గ్రామంలో ఉన్న బోరుబావులు, కాలువలు,ఉమ్మడి వనరులను గుర్తించారు.గ్రామంలో ఉన్న నేలల రకాలను బట్టి పంటల చక్రం వేసి నెల వారిగా నమోదు అయిన వర్షపాతాని గుర్తించి,ఖరీఫ్,రబీ లో పంటలు సాగు చేసే కాలాన్ని,హార్వెస్ట్ చేసే కాలాన్ని గుర్తించారు.పంటలు సాగుకు ముందుగా నవధాన్యాలు వేసి 45 రోజుల తరువాత కలియ దున్నడం వలన భూమికి 12 టన్నుల సేంద్రీయ ఎరువు అందుతుంది అని తెలిపారు.పంటల యాజమాన్య పద్ధతుల్లో ఉపయోగించే రసాయనిక ఎరువులు,పురుగు మందులు తగ్గించి సేంద్రీయ, జీవన ఎరువులు ఉపయోగించాలని రైతులకు తెలియజేశారు. పండ్ల మొక్కలు కావలసిన రైతులకు సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా పండ్ల మొక్కలు ఉచితంగా ఇచ్చి 5 లేయర్ మోడల్ వేయించడం జరుగుతుందనిఆయన తెలిపారు.రైతులకు కావలసిన విత్తనాలు,బయో ప్రొడక్ట్స్ గురించి కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ 8500983300 కు కాల్ చేయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మెంటర్, ఎఫ్ పి ఓ చైర్మన్ అంకిరెడ్డి,సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి , రైతులు తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కోసం ఆర్థిక సాయం

### కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరికం నిర్మూలించి రాష్ట్రంలో ప్రతి కుటుంబం లో కూడా ఆరోగ్యం, ఆదాయం, ఆనందం ఉండాలని ఆర్థిక అసమానతలను తొలగించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ఉద్దేశంతో పబ్లిక్ - ప్రైవేట్ -పీపుల్ - పార్టనర్ షిప్ (పి 4) అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు అందులో భాగంగా బద్వేల్ నియోజకవర్గం లోని గాంధీనగర్, సురేంద్ర నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులను గురువారం కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సందర్శించారు ఆసుపత్రిలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకోగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని హాస్పటల్ సిబ్బంది ఆయనకు తెలపగా వెంటనే స్పందించిన డిసిసిబి చైర్మన్ ఆసుపత్రిలలో ల్యాబ్‌లో రక్త పరీక్షల కోసం అవసరమైన సామాగ్రిని,చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వ్యాక్సిన్లను అలాగే కూలింగ్ కొరకు ఎలక్ట్రికల్ ఇన్వర్టర్ ను హాస్పిటల్లకు అందించారు సమస్యలను విని వెంటనే స్పందించి హాస్పిటల్ లలో అవసరమైన మౌలిక వసతులను కల్పించినందుకు ఆసుపత్రుల సిబ్బంది డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చి పి ఫోర్ కార్యక్రమంలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి డాక్టర్‌లు , నర్సింగ్ సిబ్బంది, అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోహిని అలంకారంలో దేవదేవుడు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పట్టణం లోని శ్రీ నారాపుర వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఐదవ రోజు శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉదయం శ్రీ నారాపుర వెంకటేశ్వరుడు మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూడ వీధుల్లో దేవదేవునికి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా మహిళల కోలాటం పలువురిని ఆకట్టుకుంది.

## ఆర్‌ఎఫ్ ఆర్టిఐ మండల కన్వీనర్‌గా అట్లూరు తిరుపాలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రైట్‌టు ఫోరం ఫర్ ఆర్టిఐ అట్లూరు మండల కన్వీనర్ గా జర్నలిస్ట్ అట్లూరు తిరుపాలు ను నియమించినట్లు ఆర్‌ఎఫ్ ఆర్టిఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టిఐ లో సభ్యులుగా చేరినందుకు సంతోషం గా ఉందన్నారు దేశంలో అవినీతి కలుపు మొక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటి నిర్మూలన దిశగా అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని, దేశం అభివృద్ధి చెందాలంటే అవినీతి అంతం కావాలన్నారు సమాజంలో మార్పు దిశగా ఆర్‌ఎఫ్ ఆర్టిఐ పని చేస్తుందన్నారు సమాచార హక్కుచట్టం, లోకాయుక్త మానవహక్కుల పై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అట్లూరు మండల వ్యాప్తంగా ఆర్‌ఎఫ్ ఆర్టిఐ విస్తరణకు కృషి చేయాలని జర్నలిస్ట్ తిరుపాలు కు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు ప్రశ్నించే ధైర్యం,పోరాడే పటిమ కలిగిన వారికి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టిఐ స్వాగతం పలుకుతుందన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ తో.. ప్రజలకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్**

విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. దీంతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# కొత్త వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి..!

**ప్రతి గ్రామంలోని దేవాలయాలు, మజీద్,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..**

**రూరల్ సీఐ నాగభూషన్, ఎస్సై శ్రీకాంత్..**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** గోపవరం మండలాలలో ని ప్రజలు గ్రామ పెద్దలతో గురువారం సాయంత్రం రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిఐ నాగభూషణ్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రజలు గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గోపవరం మండల పరి ధిలోని ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని దృడసంకల్పముతో ఈ సమావేశాన్ని న్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నాగభూషణ్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పోలీసులకు సమాచారాన్నిఅందజేయాలన్నారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు అవాంఛనీయ సంఘటనలు నియంత్రించాలంటే గ్రామపెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్నటువంటి దేవాలయాలు, మసీద్ చర్చీలు పబ్లిక్ ప్రాంతాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు, ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామాలకు వచ్చినప్పుడు సీసీ కెమెరాలు రికార్డుల నమోదు అవుతాయని వాటి ద్వారా వారి ఆనవాళ్లను గుర్తించేందుకు సులభతరంగాతెలుసుకోవచ్చన్నారు, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాలలో పర్యటించి చోరీలకు పాల్పడుతూ ఉన్న సంఘటనలు కొన్ని ప్రాంతాలలో సంభవించాయని గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి చోరీలు పాల్పడకుండా ఉండాలంటే గ్రామంలో కచ్చితంగా కొన్ని ఏరియాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా గ్రామ పెద్దలు ఏర్పాటు చేసుకోవాలన్నారు, అలాగే గ్రామాలలో ఎక్కడ కూడా ఎటువంటి పేకాట, జూదం, పబ్లిక్ లో మద్యం సేవించడం లాంటివి చేయకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో ఏవైనా సమస్యలు సంభవిస్తే వెంటనే పోలీసులు దృష్టికి తీసుకు రావాలన్నారు, అలాగే సైబర్ నేరాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, అదేవిధంగా వాట్సాప్ గ్రూపులలో ఎటువంటి లింకులు వచ్చిన ఓపెన్ చేయవద్దని సూచించారు, తెలిసి తెలియక ఓపెన్ చేసిన యెడల సైబర్ నేరగాల చిక్కులో పెడతారన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసులు ఎప్పుడు సేవలు అందిం చందుకు అందుబాటులో ఉంటారన్నారు, అనంతరం పలు రకాల విషయాలను గ్రామ పెద్దలతో చర్చించారు, పోలీస్ చట్టాల గురించి అవగాహన కల్పించితెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది గోపవరం, బద్వేల్ మండలాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చంద్రబాబు నాయుడును కలిసిన చెరుకూరి రవికుమార్ నాయుడు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను బద్వేల్ నియోజకవర్గం యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు కుటుంబ సమేతంగా సచివాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే పోరుమామిళ్ల పట్టణం లో ఐఐటి కాలేజ్ మంజూరు చేయాలని మరియు పోరుమామిళ్ల మెయిన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని కార్యకర్తల కష్టాన్ని గుర్తించాలని ఆయన కోరారు. ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి నియోజకవర్గంలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.

# 18న చెన్నూరులో ఎల్లమ్మ జాతర

**జాతరకు ముస్తాబైన ఎల్లమ్మ ఆలయం- నేటి నుంచి చెన్నూరు పురవీధుల్లో పోతులూరి స్వామి ఊరేగింపు**





**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో 18వ తేదీన ఆదివారం చెన్నూరు కెఓఆర్ కాలనీలో ఉన్న ఎల్లమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించేందుకు కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం నుంచి మూడు రోజులపాటు ఎల్లమ్మ దేవత అన్నగారైన పోతులూరి అయ్యా స్వామి ప్రతిమను చెన్నూరు పురవీధుల గుండా ఊరేగింపు నిర్వ హిస్తారు. ఈ ఊరేగింపులో పోతులూరి అయ్యా తన సోదరి అయినటువంటి ఎల్లమ్మకు పసుపు కుంకుమలు,బేడలు ఇతర దినుసులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి మహిళలను అడగడం జరుగుతుంది. ఈ రకంగా తీసుకోకపోయినా పసుపు కుంకుమ బేడలను మూడవ రోజు తన సోదరి అయినటువంటి ఎల్లమ్మకు సమర్పించడం జరుగుతుంది. అదే రోజున పోతులూరి అయ్యాను చెన్నూరులో ఉన్న బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి పోతులూరి అయ్య స్వామిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో బాణసంచా కాలుస్తూ రంగులు వెదజల్లుకొంటూ పెద్ద ఎత్తున కర్రసాము చేసుకుంటూ ఊరేగింపు కొనసాగుతుంది. ఈ ఊరేగింపు బస్టాండ్ దగ్గర నుంచి పార్థన మందిరాల మీదుగా రెవెన్యూ కార్యాలయం పోలీస్ స్టేషన్ మీదుగా ఎల్లమ్మ ఆలయం వద్దకు ఊరేగింపు కొనసాగుతుంది. వేసవి కాలంలో ప్రతిష్టాత్మకంగా జరిగే చెన్నూరు ఎల్లమ్మ జాతర అంటేనే జిల్లా పోలీసు అధికారులు,రెవెన్యూ అధికారులు జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాతరపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాక ఊరేగింపు సమయంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తారు. ఎల్లమ్మ జాతర జరుగుతుందంటే జిల్లా ఉన్నత పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెడతారు. ఇక్కడ జిల్లా స్థాయి పోలీసు అధికారి, పలువురు సిఐలు, ఎస్ఐలతోపాటు ఇతర పోలీసులను బందోబస్తుకు వినియోగించుకుంటారు.